File Copy
Director Information and Public Relations, Hyd. A. P.

రిజిష్టరు నెం. 92

The Largest Circulated Telugu Daily from the Capital

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

100249

సంపుటి 17 సంచిక 157 • హైదరాబాదు 14—6—1964 ఆదివారం • 6 పేజీలు 10 పైసలు

స్థాపకులు ఆదరం

పెండ్లిండ్ల కొఱకు ప్రత్యేక స్టాక్

అనువాతనమైన డిజైనులలో బనారస్, కంచి, ధర్మవరం, పోచంపల్లి పట్టు చీరెలు, గద్వాల, గుంటూరు నేత చీరెలు, పైలాన్, టెర్లిన్, సిల్కు చీరెలు మరియు కేయాన్, టెర్లిన్ బుష్ షర్టింగ్స్ అండ్ సూటింగ్స్ మీట్లు విక్రయములు లభించును.

అరుణా క్లాత్ స్టోర్స్

(రోడ్) సుల్తాన్‌బజార్, హైదరాబాద్
(ఫోన్: 48887)

జాతీయ పాఠ్యగ్రంథములు

మా వద్ద 1 వ తరగతి నుండి 6 వ తరగతి వరకు జాతీయము చేయబడిన పాఠ్యగ్రంథములు, H. S. C. Andhra Matric & S. S. L. C. పాఠ్యగ్రంథములు లభించును. కావలసినవారు ముందు ఆర్డరు వ్రాసి తెప్పించుకోగలరు.

విద్యార్థి పబ్లికేషన్స్,
సుల్తాన్‌బజార్, హైదరాబాదు-1
ఫోన్: 45044.

కేంద్రంలో 20 మంది ఉపమంత్రుల నియామకం

తారకేశ్వరి సిన్హా, నాస్కర్ మినహా పాతవారందరికీ స్థానం

క్యాబినెట్ మంత్రుల శాఖల్లో కూడా స్వల్పమార్పులు

న్యూఢిల్లీ, జూన్ 18

శ్రీమతి తారకేశ్వరి సిన్హా, శ్రీ పి.ఎస్. నాస్కర్ మినహా నెహ్రూ మంత్రివర్గంలో ఉపమంత్రులుగా పనిచేసిన మిగతా 20 మందినీ శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి మంత్రివర్గంలో ఉప మంత్రులుగా నియమిస్తూ నేడు రాష్ట్రపతి ప్రకటన చేశారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా పౌరవిమానయాన శాఖను తీసుకోడానికి అంగీకరించనందున గత రెండు దినాలుగా మంత్రివర్గ సభ్యులతో సమాలోచనలు జరిపి ప్రధాని శ్రీ లాల్ బహాదర్ నేడు కేంద్రమంత్రుల శాఖలలో కొన్ని మార్పులను కూడా వెల్లడించారు.

ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి ఈ పాయింట్ డిప్యూటీ మంత్రుల జాబితాను రాష్ట్రపతికి సమర్పించారు. తిరిగి నియమింపబడిన 20 మందిలో 11 గురికి కొత్త శాఖలు ఇవ్వబడ్డాయి. డిప్యూటీ మంత్రుల నియామకంతో కేంద్ర మంత్రివర్గంలో సభ్యుల సంఖ్య యిప్పుడు 61 అయింది. డిప్యూటీ మంత్రులందరూ సోమవారం నాడు ప్రమాణాలు స్వీకరిస్తారు.

మునుపు ఇద్దరు సహాయ మంత్రులున్న అహార వ్యవసాయ శాఖకు యిప్పుడు యిద్దరు ఉప మంత్రులు ఉంటారు.

హోంశాఖకు ఒక్కరే డిప్యూటీ మంత్రి ఉంటారు. విద్యా శాఖకు ఇద్దరు ఉపమంత్రులున్నారు.

ఉపమంత్రులు: శాఖలు

కేంద్రమంత్రివర్గంలో ఉపమంత్రులుగా నియమింపబడిన తొడిగువ వారు ఆయా శాఖల నిర్వహిస్తారు.

డా॥ మన్‌మోహన్ దాస్- పునరావాస శాఖ, పాదవాత్ ఖాన్- అహార వ్యవసాయ శాఖ, ఎస్- వి- రామస్వామి- వాణిజ్యం. అహ్మద్ మొహియుద్దీన్- రవాణా, బి- యస్. మూర్తి- సమాజాభివృద్ధి సహకార శాఖలు, లలితనారాయణ మిశ్రా- హోం, సౌందరంరామచంద్రన్-విద్య, డి- ఆర్- చ్యవన్- అహారవ్యవసాయ శాఖ, సి- ఆర్- పట్టాభిరామన్-సహకార పరిపాలనాశాఖ, మరకతం చంద్రశేఖర్- పౌరసరఫరాలు, జగన్నాథరావు- వ్యాయశాఖ, శ్యాంనాథ్- రైల్వేలు, డా॥ డి- యస్- రాజు- రక్షణశాఖ, దినేశ్‌సింగ్- వ్యవహారాల శాఖ, విజుదేంద్ర మిశ్రా- పరిశ్రమలు, బి- సి- భగవతి- కమ్యూనికేషన్‌లు, ఎస్- డి మిశ్రా- ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలు, పి- సి- సెఠి- ఉక్కుగనుల శాఖ, ఆర్- కె- మాలవీయ- కార్మిక ఉపాధి కల్పన శాఖ శక్తదర్శన్- విద్య.

మంత్రుల శాఖల మార్పులు

కేంద్రంలో ఇరువురు కాబినెట్ మంత్రులు, 5 గురు సహాయ మంత్రులు మునుపు కేటాయించబడిన శాఖలను మార్చుతూ ప్రధాని కావించిన సూచనలను నేడు రాష్ట్రపతి ఆమోదించారు.

శ్రీ అశోకకుమార్‌సేన్ న్యాయ సాంఘిక భద్రతశాఖలను ఇక నిర్వహిస్తారు. శ్రీ సత్యనారాయణసిన్హా కమ్యూనికేషన్‌లు, పార్లమెంటరీ వ్యవహారాల శాఖలను నిర్వహిస్తారు

సహాయ మంత్రులుగా శ్రీ నిత్యానంద కనుంగో పౌరవిమానయాన శాఖకు, శ్రీ కె. రఘురామయ్య పరిశ్రమలశాఖలో పప్లయిభాగానికి, డా॥ రామ్‌భాగ్‌సింగ్ రైల్వేలకు ఆర్. ఎ. మాథ్రిసీస్ విద్యాశాఖలో సాంస్కృతిక వ్యవహారాల విభాగానికి ఎ. ఎం. థామస్ రక్షణశాఖలో రక్షణ ఉత్పత్తి విభాగానికి అధ్యక్షుడు వహిస్తారు.

శ్రీ బలిరాంభగత్ ప్లానింగ్ శాఖకే కాక ఆర్థికశాఖలో సహాయమంత్రిగా కూడా ఉంటారు

ఈ శాఖల మార్పులను గురించి ప్రధాని శ్రీ లాల్ బహాదర్ శాస్త్రి గత రెండురోజులుగా తన మంత్రివర్గ సభ్యులతో సమాలోచిస్తున్నారు. శ్రీ సత్యనారాయణసిన్హా పౌరవిమానాల శాఖ నిర్వహించడానికి అంగీకరించనందున ఈ మార్పులు సంభవించవలసి వచ్చినట్లు తెలుస్తున్నది.

... .

తుఫాను తాకిడికి రు, లక్షదాకా నష్టం

మహువా సమీపాన పరిస్థితి

మహువా (భావనగర్) జూన్ 18

గురువారంనాడు, శుక్రవారము నాడు సంభవించిన తుఫాను తాకిడికి మహువా తాలూకాలోని సముద్ర తీరప్రాంతమందు లక్ష రూపాయల విలువచేసే ఆస్తి నష్టమైంది. తుఫాను గాలి 70 మైళ్ళ వేగంతో వీచింది.

సముద్రతీరం వెంబడిగల ఉప్పు కొట్టాల్లు తుడిచిపెట్టుకుపోయాయి 8 వేల బస్తాలఉప్పు నష్టమైందికూడా. మరికొన్ని వ్యవసాయ క్షేత్రాలు, రోడ్లుకూడా దెబ్బతిన్నాయి.

ప్రతిదినం "నెహ్రూ సమయం" పాటింపు

ప్రభుత్వోద్యోగులకు మేజర్ రంగస్వామి సూచన

హైదరాబాద్, జూన్ 18

ప్రభుత్వోద్యోగులు పాతపైళ్ళు, అపరిష్కృతంగామిగిలిపోతున్న కేసులు పరిష్కరించేందుకు ప్రతిదినం మామూలు ఆఫీసు పనివేళలు ప్రారంభమయ్యే ముందు అదనముగా పనిచేసి ఆ సమయాన్ని నెహ్రూ స్మారకంగా "నెహ్రూ సమయం"గా పాటించాలని హెవీ ఎలక్ట్రికల్స్ చీఫ్ ఇంజనీర్ మేజర్ రంగస్వామి నేడు హైదరాబాదు ఇంజనీర్ల సంస్థ 18 వ వార్షికోత్సవంలో అధ్యక్షోపన్యాసమిస్తూ సూచనచేశారు. నెహ్రూ కలల్ని సాకారంచేయాలంటే ప్రభుత్వ వ్యవహారాల్లో జాప్యాలు, రెడ్ టేపిజం తొలగించడానికి సిబ్బంది దీక్షవూనాలని ఆయన కోరారు.



నెహ్రూ పర్వతం

కలకత్తా, జూన్ 18

డార్జిలింగ్‌వద్ద బిర్చ్‌హిల్ పై యీ ఉదయం విమానంద్వారా స్వర్గీయ నెహ్రూ చితాభస్మం వెదజల్లబడింది. ఈ బిర్చ్‌హిల్ ఇక పై నెహ్రూపర్వతమని పిలువబడగలదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ తెలిపారు.

హుగ్లీ నదిలో నెహ్రూ చితాభస్మ నిమజ్జనం జరిగిన బారక్‌పూర్ వద్ద బాపూఘాట్‌కు ఇరు ప్రక్కలా "దీన అవహార్ కుంజ్" పేరుతో ఉద్యానాలు నిర్మించబడుతాయని కూడా ఆయన అన్నారు.

బిర్చ్‌హిల్ పై గల హిమాలయా పర్వతారోహణ సంస్థ ఆవరణను ఇక "బిధాన్‌విహార్" అని పిలుస్తారని కూడా శ్రీ పి. సి. సేన్ తెలియజేశారు.

డార్జిలింగ్ సమీపాన అనేకప్రాంతాలలో నెహ్రూ చితాభస్మం వెదజల్లడానికి గవర్నర్ కుమారి పద్మజా నాయుడు ఆదే హెలికాప్టర్‌లో ప్రయాణం చేస్తూ తిరిగారు. 1954 లో స్థాపించినప్పటినుండి హిమాలయా పర్వతారోహణ సంస్థకు శ్రీ నెహ్రూ అధ్యక్షులుగా ఉన్నారు. గవర్నరు పద్మజానాయుడు రేపు ఉదయం కలకత్తా చేరుతారు.

....—

సూత్న మంత్రివర్గంపై "ప్రావదా" విమర్శకు శ్రీ పాటిల్ జవాబు

బొంబాయి, జూన్ 18

సూతన శాసన ప్రభుత్వంలో దక్షిణ వామపక్షాలవారినీ సమరసవాదులనీ తెప్పించే వారెవరూ లేరని తాను విశ్వసిస్తున్నానని కేంద్ర రైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ ప్రకటించారు. ప్రభుత్వ విభాగాల నిర్ణయానికి జాతిసంక్షేమ ప్రయోజనాలే ప్రధానమని ఆయన అన్నారు.

"ప్రావదా" పత్రికలో సూత్న మంత్రివర్గంపై వచ్చిన ఒక వ్యాసంలో ఆర్థికశాఖ, రైల్వేశాఖ ఇంకా అభివృద్ధి నిరోధకవర్గాలతో సంబంధంఉన్న వారి చేతులలోనే ఉన్నాయని వ్రాసినందుకు జవాబుగా శ్రీ పాటిల్ ఈ అభిప్రాయం వెల్లడించారు. క్లిష్టపరిస్థితుల్లో విశేషాలు విస్మరించి అత్యవసర పరిస్థితుల్లో పూర్తిగా సమైక్య సహకారాలతో పనిచేయడం భారతీయులెరుగుదురని శ్రీ పాటిల్ అన్నారు.

ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ అధ్యక్షత వహించారు.

— ...

ముగ్గురు నాగవిప్లవకారులు హతం

కోహిమా, జూన్ 18

కోహిమాజిల్లా పోమరీ అనుప్రాంతములో తేనటివద్ద భద్రతాదళం సైనికులకు నాగ విప్లవకారులకు ఈనెల 9న జరిగిన ఒక సంఘర్షణలో ముగ్గురు నాగ విప్లవకారులు హతమయ్యారని తెలియవచ్చింది.

దాదాపు 800 మంది నాగ విప్లవకారులు భద్రతాళం మీద కాల్పులు సాగించగా భద్రతాదళం వారు తిరిగి జవాబిచ్చారు పలువురు గాయపడి పారిపోగా ఒక్కకళాన్ని వదలి వెళ్లారు. నాగావిప్లవకారులు వాడిన ఆయుధాల మీద విదేశీ తయారీ అని తెలిసిన గుర్తులున్నాయి.

....—

శ్రీ పి. వి. జి. కే ఇంకా అపస్మారస్థితి

చండిగఢ్, జూన్ 18

సరిగా 8వ దినాన్ని కరం కారు ప్రమాదానికి గురై పంజాబ్ రాజధానిలోనే చికిత్సా పరిశీలనకు ఉంచబడిన ఆంధ్రప్రదేశ్ విద్యా మంత్రి శ్రీ పి- వి- రాజు ఇంకా అపస్మారస్థితి తొలగనేలేదు.

విజయవాడ ఘోరాలు విధ్వంస కృత్యాలే

క్షుణ్ణంగా దర్యాప్తు జరిగి బాధ్యులైనవారు తీవ్రంగా శిక్షించబడుతారని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, జూన్ 18

విజయవాడలో కృష్ణలంక అగ్నిప్రమాదం, పూర్ణానందంపేట, సీతన్నపేటలలోని అగ్నిప్రమాదాలు కేవలం ప్రమాదవశాత్తు జరిగినవికావనీ విధ్వంసకాండ ఫలితంగా జరిగిన గృహదహనాలనీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు స్పష్టపరిచారు. ఈ అగ్నిప్రమాదాల సందర్భంగా అనుమానంపై 80 మందిని అరెస్టు చేశారు.

నిన్న విజయవాడ పరిస్థితి స్వయంగా పరిశీలించి వచ్చేందుకు విజయవాడ వెళ్ళిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి మధ్యాహ్నం తిరిగి వచ్చారు. విజయవాడలో పరిజలు భయభ్రాంతులు కాకుండా ఉండడం ముఖ్యమనీ అందుకై నగరంలో 84 కీలక ప్రాంతాలలో 24 గంటలు సాయుధ పోలీసు గస్తీ ఏర్పాటుచేయబడిందనీ ప్రస్తుతం నెలవుపై తేరళ వెళ్ళిన పోలీసు ఇన్స్‌పెక్టర్ జనరల్ ను వైర్లెస్ ద్వారా పిలిపిస్తున్నామనీ ఆయన విజయవాడకు ఈరాత్రే చేరుతారనీ ముఖ్యమంత్రి వివరించారు.

పోలీసు దర్యాప్తు జరుగుతున్నదనీ బాధ్యులైన వారిపై తీవ్రచర్యలు గైకొనబడుతాయనీ ఆయన విజయవాడలో కూడా విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు.

ఈ అగ్నిప్రమాదములో ఇళ్ళు కోల్పోయినవారు తిరిగి గృహాలు నిర్మించుకోడానికై వెదుళ్ళు, ఇతర నిర్మాణవస్తువులను నష్టపరిహారం చేయాల్సిందనీ కుటుంబానికొక్కంటికి రూ 80 చొప్పున ధనసహాయంకూడాలభించేయాల్సిందనీ రిలీఫ్ అధికారులకు ఆదేశాలిచ్చినట్లు శ్రీ బ్రహ్మానంద రెడ్డి వెల్లడించారు.

కృష్ణలంకలో అగ్నిప్రమాద బాధితులకు 87 వేలరూపాయలు పంచబడినట్లుకూడా ఆయన తెలిపారు.

మండలశాఖా కాంగ్రెసు కమిటీలు, నగర కాంగ్రెసు కమిటీకార్యకర్తలుకూడా అగ్నిప్రమాద బాధితులకు అన్నివిధాలా సాయపడుతున్నారనీ ప్రజల్లో ధైర్యం పాదుకునేందుకు ప్రతికల వారుకూడా చేయాతనివ్వాలనీ ముఖ్యమంత్రి విజయవాడ గోష్ఠిలో విజ్ఞప్తి చేశారు.

అగ్నిప్రమాదాలు జరుగుతాయి జాగ్రత్త అని ముందునాడేరవళాలు

[చివరి పేజీ చూడండి]

మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు:

ఆరేళ్ళపాటు పార్టీనుండి 'తిరుగుబాటు' కాంగ్రెసు వాదుల బహిష్కరణ

హైదరాబాద్, జూన్ 18

మున్సిపల్ ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పోటీ చేస్తున్న 53 గురు "తిరుగుబాటు" కాంగ్రెసు వాదులుఆరుసంవత్సరాలపాటు కాంగ్రెసు సంస్థ నుండి బహిష్కరింపబడ్డారు. వీరిలో ప్రస్తుతం కౌన్సిలర్లుగా ఉన్న 14 గురు కాంగ్రెసు వాదులు కూడా ఉన్నారు

హైదరాబాదు నగర కాంగ్రెసు కమిటీ కార్యవర్గం జూన్ ఏడవ తేదీన సమావేశమై "తిరుగుబాటు" కాంగ్రెసు వాదులపై కఠినచర్య గయికొనడానికి నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని పురస్కరించుకొని, నగర కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రు సత్యనారాయణ బహిష్కరణ ఉత్తర్వును జారీ చేశారు.

బహిష్కరింపబడ్డ కాంగ్రెసువాదులు

శ్రీయుతులు:- పాపారెడ్డి-దోమలగూడ నియోజకవర్గం; కె. లక్ష్మీనారాయణ - కవాడీగూడ; సయ్యద్ జాఫర్ హుసేన్ - ముషీరాబాదు; జి. రామస్వామిమరియు రాంచందారెడ్డి - జమిస్తాన్‌పూర్; డి. రామస్వామి - లింగంపల్లి; జమీల్ అహమ్మద్ జేగ్, ఎస్. రామిరెడ్డి, జి దానయ్య - అంబర్‌పేట; అనంతరెడ్డి - ఖుర్రీగూడ; మీర్ ఖుర్షుద్దీన్ అలీ - గుల్ బాగ్; ఎస్ వి. విఠోల్కర్ - సుల్తాన్‌బజార్ గులాబ్‌చంద్ - గౌలీగూడ; డి. సత్యనారాయణశాస్త్రి, ప్రకాశ్-జాంబాగ్ బి. దయానంద్ - గాంధీభవన్;

రాధాకిషన్ వైష్వాల్-గన్‌ఫౌండ్రీ వై. యాదయ్య - జూబ్లీహిల్; ఎ. రంగయ్య - గోల్కొండ; జగదీష్ వర్మాద్ - నాంపల్లి; జి వి. కృష్ణారెడ్డి - ఆసిఫ్‌నగర్; రంజిత్‌సింగ్ - రాజ్‌బహాదర్ ఖాన్ పేట; రహీంఫిర్యాదీ-ముస్తయిద్‌పురా; చంద్రభాన్ యాదవ్ - మంగల్ ఘాట్; గణేష్‌సింగ్ - ధూల్ పేట్; మెయ్యా హనుమంతరావు, పోకర్ మల్ గుప్తా - సిద్దంబర్ బజార్; కె యమ్ ఖాన్ - ఆజంపురా; జహంగీర్ అలీ అన్సారీ - యాకుత్‌పురా; చిరాగ్

ఇంట నగరాల్లోని విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులంతా 12 వ తేదీన నిజాం కళాశాల మైదానంలో సమావేశమై పండిత నెహ్రూకు శ్రద్ధాంజలి ఘటిస్తారు. దీనికి గవర్నరు అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి ప్రసంగిస్తారు. సమావేశంలో ఒకభాగమును, ముఖ్యమంత్రి ప్రసంగిస్తుండటను, ఊరేగింపు దృశ్యాలను ఇందు చూడవచ్చు.

వోక్యో అగ్రనాయక చర్చలు

విదేశాంగమంత్రుల సమావేశం జరుగనందుకు ఇండోనీషియా- మలేషియా, దూషణలు

టోకియో, జూన్ 18

మలేషియా, ఫిలిప్పీన్సు, ఇండోనీషియాల అగ్రనాయక సమావేశానికి ప్రాతిపదికగా విదేశాంగ మంత్రుల సమావేశం జరుగాలని మునుపు భావించిన మేరకు నేడా సమావేశం జరుగలేదు. ఈ లోపానికి మీరు బాధ్యులు అంటే మీరుబాధ్యులని ఇండోనీషియా మలేషియాలు పరస్పరం దూషించుకుంటున్నాయి.

మలేషియా ప్రధాని టుంకుఅబ్దుల్ రహమాన్ ఇంకా ఇక్కడికి రానందున చర్చలు సాధ్యపడలేదని ఇండోనీషియా విదేశాంగ మంత్రి డా॥ సుబాంద్రియో విలేఖరులకుతెలిపారు. ఇండోనీషియా అధ్యక్షుడు డా॥ సుకర్నో తన వాగ్దానాలను నెరవేర్చ నందులననే ఈ సమావేశం జరిగే వీలులేకపోయిందని మలేషియా అధికార పక్ష నిధి అహ్మద్ నార్దిన్ అన్నాడు. నేటి నుండి మలియాకు వెడిన లోర్డు హోమో, సారవాక్‌లను డి ఇండోనీషియా గెరిల్లాలు తొలగింపబడుతారన్న ఇండోనీషియా వాగ్దానం అమలు కాలేదని తెలుస్తున్నది

మలేషియా డిప్యూటీ ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ ఈ సామంతరాజ్యం ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు మకపగల్‌తో చర్చించాడు- ఇండోనీషియా గెరిల్లాల ఉపసంహరణకు తనకే బాధ్యులు కలిగివుండాలని ఇండోనీషియా సూచించగా ఇండోనీషియా మాతం ఒక్కతనకే కేంద్రం- అయినా మలేషియా భూభాగంలో సరిహద్దు నుండి వందమైళ్ళ దూరాన ఉండాలని సూచిస్తున్నది- సరిహద్దుల్లో రెండు దేశాలూ రెండు తనకే కేంద్రాలను పెట్టుకోవచ్చునన్న థాయి ప్రతిపాదనను ఇండోనీషియా ఆమోదించదలచినట్లు వెల్వడినవార్త విషయం తనకు తెలియదని కూడా అబ్దుల్ రజాక్ అన్నాడు. ....—

న్యూఢిల్లీ, జూన్ 18

అహ్మద్‌నగర్ వద్ద ఈ ఉదయము జరిగిన ఒక విమాన ప్రమాదంలో పైలెట్ ఆఫీసరు శ్రీ బి- ఎం- లవన్ పాల్ మరణించినట్లు రక్షణశాఖ నేడు ప్రకటించింది. ప్రమాద కారణాలపై దర్యాప్తు సాగుతుంది.

సహకార రంగంలో బియ్యం మరలు

ప్రోత్సహించాలని రాష్ట్రమంత్రివర్గ నిర్ణయం: జాయింట్ పట్టాల విభజనకుకూడా బిల్లు

హైదరాబాద్, జూన్ 18

బియ్యం మరపట్టడానికి సహకార సంఘాలను ప్రోత్సహించాలని ఈవేళ రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. సహకార సంఘాల ద్వారా బియ్యంమిల్లులు నిర్వహించబడితే చాలవరకు ధరలు స్థిరీకరించ బడుతాయని భావించబడుతున్నది.

జాయింటు పట్టాల్ని వ్యక్తిగతపట్టాలుగా విభజించడానికి శాసనసభ వచ్చే సమావేశంలో బిల్లు తేవడానికి కూడా మంత్రివర్గము నేడు నిర్ణయించింది. జాయింటు పట్టాలపలన పట్టాదారులకు, గ్రామాధికారులకు, ప్రభుత్వానికి కూడా అనేక కష్టాలు ఏర్పడుతున్నవట. కొన్నేళ్లుగా ఈ పట్టాల విభజన విషయం ఆలోచించబడుతూ ఉందని ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

రాష్ట్రంలోని 40 లక్షల పట్టాదారులలో 25 లక్షల మంది జాయింట్ పట్టాదారులున్నారు.

తిరుపతి మునిసిపాలిటీకి 1.75 లక్షలు, తిరుచానూర్ పంచాయతీకు 25 వేలు ఏటా గ్రాంటుగా ఇవ్వాలని కూడా నేడు రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. పారిశుద్ధ్య పరిస్థితుల్ని అభివృద్ధిచరచి, నీటి సప్లయి, యితర రవాణా సౌకర్యాల్ని అభివృద్ధి పరిచేందుకు ఈ ధనం వినియోగించబడుతుంది-

ఈ ప్రత్యేక గ్రాంట్లను తమ మామూలు బడ్జెట్లలో కలుపకుండా వేరుగా లెక్కలుచూపాలని కూడా ప్రభుత్వము తిరుపతి మునిసిపాలిటీని, తిరుచానూరు పంచాయతీను కోరగలదు.

— —

కొత్తగూడెం పవర్ స్టేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్

వెన్నెముక విరిగినదట

కొత్తగూడెం, జూన్ 18

ప్రస్తుతం నిర్మాణంలోఉన్న కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ రామచంద్ర ఈ ఉదయం నిర్మాణ కార్యక్రమాల్ని తనిఖీచేస్తూ 30 అడుగుల ఎత్తునుండి పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు.

ఆయనను స్పృహలేని పరిస్థితిలో కొత్తగూడెం ఆసుపత్రికి చేర్చారు. ఆయన వెన్నెముక విరిగినట్లు డాక్టర్లు తెలిపారు.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత వైవాహిక జీవితానికి అడ్డుగా నున్న మీ కెట్టికారణము వల్ల వైవాహిక పురుష సంబంధము లైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥ లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ చౌహాన్ (GOVT REGD) గారిని సంప్రదించిన కొత్త యవ్వనమును, పుష్టిని పొందగలరు. మీ కెట్టి సంకోచము అవసరము లేదు. ఔషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి రాత్రి 9

కుల్దీప్ మెడికల్ హాల్
(1947 స్థాపితము) నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్, హైదరాబాద్.

మల్టి కాంప్లెక్స్
ఇంజక్షను
నరముల బలహీనతకు, అనేక రకములైన విటమిన్ల లోపమువలన కలుగు బాధలకు,
చామ్ బాణము, 10 మి.లి. వయలు రు. 8-50 పోస్టేజి రు. 1-25
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ- 2.

ఉదయం ఆట
2 వ వారం
ఎ. వి. ఎమ్స్: వదిన
తా: నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, పండరీబాయ్, కన్నాంబ.
సంగంలో పండిత నెహ్రూ అస్థి నిమజ్జనం జరుపుచున్న వార్తా చిత్రం చూపించబడుచున్నది.
ప్రభాత్ - ఉ॥ 11-30
రహత్ - ఉ॥ 10-30
SKYADS.

12 వ వారం
శక్తి ఫిల్మ్స్:
రాష్మీర్-కి-కలి
(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు:
శక్తిసామంత్.
సంగీతం: ఒ. పి. నయ్యర్.
తా: షమ్మీకపూర్, షర్మిలాటాగోర్, ప్రాణ్, నజీర్ హుసేన్, ఘమల్ అనూప్ కుమార్, మదన్‌పురి.
జమ్‌ఖండ్ - హైదరాబాద్
ఆటలు: 8-15, 6-15, 9-30
—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్.



ఆటలు: 2-30, 6-15, 9-30,
రెండు థియేటర్లలో అనారకాబాద్ మరియు ముఖ్య పట్టణములలో నేపాలీ అస్థి నిమజ్జన వార్తా చిత్రం చూపించబడుచున్నది.

దాంద్రక్రోధి సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
సా 6-37 ఆశ్లేష 6-24
ఉ వ 7-49 మొ॥ 9-20 వరకు
(శాలివాహన శకము: 24-8-1886)
14-6-1964 ఆది వారము

దాంద్రక్రోధి సం॥ జ్యేష్ఠ శు॥ షష్ఠి
సా 5-14 మఖ సా 5-46
ఉ వ 8-5 మొ॥ 7-38 వరకు పునః రా వ 1-48 మొ॥ 8-24 వరకు
తుక్రి పౌ ధ్యా రం భము
(శాలివాహన శకము: 25-8-1886)
15-6-1964 సోమ వారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

14 జూన్ 1964
ఆది వారము

విజయవాడలో అగ్ని ప్రమాదాలు

—(o)—

వరుసగా జరుగుచున్న అగ్ని ప్రమాదాలను గురించి విజయవాడ నుండి అందుతున్న వార్తలు రాష్ట్రంలోని ప్రజలందరికి విస్మయాన్ని, విషాదాన్ని కలిగించుచున్నవి. మూడు రోజుల క్రిందట యీనెల పదవ తేదీన విజయవాడలోని కృష్ణలంకలో ఘోరమయిన అగ్ని ప్రమాదము సంభవించినది పదవ తేదీన విజయవాడలోని కృష్ణలంకలో సంభవించిన అగ్ని ప్రమాదంలో అదృష్టవశాన ప్రాణనష్టం యేమీ జరుగనప్పటికిని వేయి గుడిసెలు అగ్నికి ఆహుతి అయిపోయినవని, నాల్గు లక్షల రూపాయల ఆస్తి మంటలలో బూడిదయై పోయినదని, నూర్లమంది బీదప్రజలు నిరాశ్రయులు, నిరాధారులైనారని విజయవాడనుండి అందినవార్తల వలన తెలియుచున్నది. కృష్ణలంక అగ్నిప్రమాదం తరువాత విజయవాడలోని మరికొన్ని ప్రాంతాలలో గూడ అగ్ని ప్రమాదాలు జరుగగలవని వదంతులు వ్యాపించినవట; యీ వదంతులు విజయవాడ ప్రజలకు భయాందోళనలను కలిగించినవి ఈ వదంతుల కారణంగా ప్రబలియున్న భయాందోళనను దూరము చేయడానికి బాప్టిస్టుపాలెం మొదలయిన ప్రాంతాలయందు ప్రత్యేక పోలీసుదళం కాపలా ఉంచబడినదట. కాని విచిత్రమేమిటనగా ప్రత్యేక పోలీసు దళము కాపలాఉన్న బాప్టిస్టుపాలెంలో గూడ మొన్న ఉదయం ఘోరమయిన అగ్ని ప్రమాదం సంభవించినది; బాప్టిస్టుపాలెం అగ్ని ప్రమాదములో దాదాపు మూడునూర్ల పెంకుటిండ్లు, యేబదివేలరూపాయలకు మించిన ఆస్తి పరరుశురామ ప్రీతి అయినవని వార్తలు అందుచున్నవి. ఈసంఘటన ప్రజలలో వ్యాపించియున్న భయాందోళనలను మరింత యెక్కువ చేసినది.

ఒకేరోజున అనగా మొన్న పన్నెండవ తేదీన ఒక వైపున పోలీసులు, ఉన్నతాధికారులు జాగ్రత్త చర్యలు తీసుకొనుచు సమావేశాలలో కూర్చొనియుండగానే మాచవరంనుండి, సీతన్నపేటనుండి అగ్ని ప్రమాదాల వార్తలు అందినవట. మాచవరంలో ఒక యింటికి మాత్రమే మంటలుఅంటుకొన్నవని, సీతన్నపేటలో యేబది ఇండ్లు మంటలలో దగ్ధమైనవని, పూర్ణానందంపేటలో ఆరునూర్ల గృహాలవరకు మంటలపాలైనవని హైదరాబాదుకు వార్తలుఅందుచున్నవి వరుసగా జరుగుచున్న యీ అగ్ని ప్రమాదాల వలన ఒక సందేహము కలుగుచున్నది: ఒక పథకము ప్రకారము యీ అగ్నిప్రమాదాలు జరుగుచున్నవని చాలామంది అనుమానించుచున్నారు. ఈ అనుమానాలను పూర్తిగా కొట్టివేయడానికి వీలు లేదు.

ఘోరమయిన, ఆశ్చర్యకరమయిన యీ అగ్ని ప్రమాదాల వార్తలు అందినవెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రధాన కార్యదర్శి తదితర ఉన్నత అధికారులతో విజయవాడకు బయలుదేరినారు. మొట్టమొదలు కృష్ణలంకలో జరిగిన అగ్ని ప్రమాదము వెనుక కుట్రయేమీలేదని, యిది మామూలుగా జరిగిన దుర్ఘటనయని స్థానిక అధికారులు ఒకనివేదికను సమర్పించినారని, కాని యీ నివేదిక ఉన్నతాధికారులకు సంతృప్తిని కలిగించలేదని విశదమగుచున్నది. విజయవాడ ప్రజలకు గూడ ఈ సంఘటనలు మామూలుగా జరిగినవను విశ్వాసము లేదని, అక్కడి ప్రజలలో అనుమానాలు, భయాందోళనలు తీవ్రముగా ప్రబలియున్నవని స్పష్టమగుచున్నది. ఈ సంఘటనలకు ఒక రాజకీయ పక్షములోని అంతరంగిక కలహాలకు సంబంధము ఉన్నదని కొందరు అనుమానించుచున్నారు. ఈ అనుమానము యెంతవరకు నిజమో తెలియదు. మొత్తము మీద ఈ దుర్ఘటనలను గురించి ఉన్నత స్థాయిలో పరిశీలన జరుగవలసియున్నది. సమగ్రమైన పరిశీలన జరిపి యీ సంఘటనలకు కారణమయిన శక్తులను శిక్షింపకపోయినచో శాంతి భద్రతలకు తీవ్రమయిన విఘాతము యేర్పడగలదు. ఇప్పటివరకు సంభవించిన అగ్ని ప్రమాదాలలో నష్టము పొందిన వారికి, నిరాశ్రయులైన వారికి సత్వరమే తగిన సహాయము లభించగలదని ఆశించుచున్నాము.

వ్యవసాయ-పారిశ్రామిక, కార్మిక సహకార సంఘాలు

బీద వర్గాలకు సహాయపడడానికి నెలకొల్పే ఆలోచన

న్యూఢిల్లీ, జూన్ 18

సహకార కార్యక్రమ ఫలితాలను సమాజంలోని బలహీన వర్గాలకు కూడా చెందేట్లు చేయడానికి వ్యవసాయ, పారిశ్రామిక కార్మిక సేవా సంఘాలను నెలకొల్పడానికి కేంద్ర సమాజ వికాస సహకార మంత్రిత్వశాఖ ఒక పథకాన్ని రూపొందించింది.

గ్రామస్థాయి కార్యకర్త మండలి కొకటి చొప్పున అంటే 7 నుంచి 8వేల జనాభాగల కొన్ని గ్రామాలకు కలిపి ఒక్కొక్క సహకారసంఘం నెలకొల్పబడుతుంది. వ్యవసాయ పారిశ్రామిక సహకార సంఘాలు ముఖ్యముగా భూములులేని వ్యవసాయ కార్మికుల అవసరాలను తీర్చగలదు. ప్రారంభములో ఒక్కొక్క సంఘములో 250 నుంచి 300మంది సభ్యులుంటారు.

గ్రామాలలో నిర్మాణాలకు సంబంధించిన కార్యక్రమాలు, పల్లికుటీరపరిశ్రమ వ్యవసాయ కార్యకలాపాల నిర్వహణకు అంగబలాన్ని సమకూర్చడం ఈ సహకార సంఘాల ప్రధానలక్ష్యాలు.

కోళ్ళ పెంపకం, పాడి పరిశ్రమ, కాయకూరలు, పళ్ళు పెంపకం మొదలయినవాటికి ఆర్థిక సహాయం కూడా చేస్తాయి. ఇటుకలు, పెంకులు తయారీ, తృణధాన్యాల ప్రాసెసింగు, పప్పువస్తువులు, బెల్లం, చేనాగితము, తేనె పరిశ్రమల నిర్వహణకు కూడా సహాయం చేస్తారు.

ఇది లోంబెల్లి పట్టతో కూడిన కార్యక్రమం కాబట్టి మార్కెటింగు సౌకర్యాల పెంపుదల అత్యవసరము కాబట్టి ముందు మార్కెటింగు సౌకర్యాలు వున్నచోట్ల 100 సంఘాలు మాత్రం ఏర్పాటు చేయబడతాయి. తృతీయ ప్రణాళికా కాలం ఆఖరుకు 250 సంఘాలు ఏర్పాటు చేయబడుతాయి. ఈ సంఘాలను నెలకొల్పినా సేవాసహకారసంఘాలు అట్టి కార్యకలాపాలను నిర్వహించవచ్చు.

వ్యవసాయ పారిశ్రామిక సహకార సంఘాల స్థాపనకు, పంచాయతీరాజ్య సంస్థల నిర్వహణకూ ప్రభుత్వము నిధులను సమకూరుస్తుంది. హైదరాబాదులో వచ్చే వారం లో జరుగనున్న రాష్ట్రాల సహకార మంత్రుల వార్షిక సమావేశంలో పై పథకాలు చర్చకు వస్తాయి.

బాస్టన్ యూనివర్సిటీ పట్టభద్రులలో హైదరాబాదు విద్యార్థిని

బాస్టన్, జూన్ 18

ఈ సంవత్సరం బాస్టన్ యూనివర్సిటీ నుంచి దాదాపు 800మంది పట్టభద్రులైనారు. వీరిలో ఒక హైదరాబాదు విద్యార్థిని సహా భారతీయులు అయిదుగురున్నారు.

నర్సింగ్ విద్యాలయంలో ఎం.ఎస్.సి డిగ్రిపొందిన హైదరాబాదు విద్యార్థిని కుమారి జాన్సీ ఆనందమ్ ఈ వారాంతంలో జరిగిన యూనివర్సిటి స్నాతకోత్సవములో మిగతావారితో పాటు తన పట్టం స్వీకరించింది.

హిందుస్తాన్ యాంటీ బయాటిక్సు కార్మికుల సమ్మె కొనసాగింపు

పూనా, జూన్ 18

ప్రభుత్వ యాజమాన్యాన నిర్వహింపబడుతున్న హిందుస్తాన్ యాంటీ బయాటిక్సు లిమిటెడ్ కార్మికుల సమ్మె రెండవ రోజునకూడా అత్యధిక సంఖ్యలో కార్మికులు పనిలో చేరారు.

తాత్కాలిక సహాయము చేయాలన్న కార్మికుల డిమాండ్లు సాధించడానికి హిందుస్తాన్ యాంటీ బయాటిక్సు మజ్‌దూర్ సంఘం ఈసమ్మెను నిర్వహిస్తున్నది.

ఉస్మానియా పి. యు. సి; యం. ఏ. పరీక్షా ఫలితాలు

1964 మార్చిలో ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు నిర్వహించిన పి యూనివర్సిటీ కోర్సు (సైన్సు) (కొత్త నిబంధనలు) పరీక్షా ఫలితాలు దిగువ ఇవ్వబడుతున్నాయి.

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

రోల్ నెంబర్లు: 6843 మహమ్మద్ హామీదుద్దీన్ (అన్వరుల్-ఉలూం కాలేజీ);
5622 గంగానాథ్ జయంతి (నిజాం కాలేజీ);
3655 అశోక్ కెవడె (న్యూ సైన్సు కాలేజీ).

రోల్ నెంబర్లు: 5601 4011 5639 2907 6721 4490 4537 6044 5608 5624 5649 5623 5603 5612 5637 5614 2519 5626 4493 7485 2738 7454 6222 5631 5610 6824 7481 5606 6240 4279 4492 6470 7421 2515 4034 7263 7317 7081 6840 5663 5485 2512 5676 6844 2559 6712 6078 3068 3541 5461 3881 5661 5628 6457 5463 5604 5641 4019 6823 4464 5650 2503 6321 6553 7103 2538 2906 4491 7318 4018 5734 6251 6846 4344 4479 5635 6725 5666 5472 5241 7252 2553 6364 6085 7324 2501 2877 2908 5706 5977 7328 7487 3544 3572 6430 6835 5602 6930 7411 7463 2868 3315 6041 6282 6154 2558 2741 3979 6464 6600 4009 4020 3722 2513 6008 5912 5658 7341 5625 6679 5551 3669 6360 5645 5961 3846 6332 5467 3354 4468 4543 7523 2579 3666 7382 6378 6409 3327 6011 6724 6241 2522 3512 5613 6446 3856 4145 7434 6899 5443 2570 5462 6194 5997 4540 6800 6030 2873 4482 5794 4252 5667 6403 7464 6988 3531 3673 5846 6351 7198 7476 6447 6102 5274 2514 2572 2743 2902 3342 5648 7094 7189 6448 5768 6029 3293 3508 2680 4228 4505 5133 3524 6062 6277 7462 4180 2520 2628 2921 3526 6892 6852 6256 6269 4465 6320 6331 2752 6784 6026 4304 4463 6027 5779 2573 3381 3514 3525 4461 6704 6432 7425 2527 2792 4314 4285 6054 6476 7524 2745 2903 6009 6445 5654 6426 7336 3346 5321 6641 7150 6819 2510 4345 5629 5608 6370 7010 4481.

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 2504 6 7 8 17 18 21 23 24 25 28 30 31 32 33 34 35 36 37 39 40 41 42 44 46 47 48 49 51 52 54 55 56 57 62 64 6566 68 69 80 82 2601 5 7 63 70 90 2700 3 4 7 9 39 42 46 47 49 50 51 55 56 58 59 68 71 81 84 86 89 91 93 95 96 97 98 99 2800 1 2 3 4 6 11 13 14 17 20 23 25 26 27 28 37 38 42 48 53 55 56 58 59 60 61 63 69 70 71 72 74 75 79 81 83 84 88 89 90 92 98 2900 9 11 20 22 26 36 45 49 58 64 74 77 81 82 84 85 86 87 90 94 96 98 3003 7 11 12 16 22 23 24 25 28 33 37 39 40 49 50 52 55 62 69 82 87 3110 15 17 19 20 28 29 30 31 33 40 61 62 93 3219 21 71 72 73 85 3307 8 9 10 11 12 13 14 20 24 26 29 30 38 41 43 44 45 47 49 50 51 52 53 61 67 69 76 78 79 80 83 84 85 86 3401 3 4 8 21 22 24 28 34 35 36 37 43 44 46 47 48 49 50 51 66 74 76 77 79 80 81 82 85 3505 10 19 20 21 27 28 30 32 33 36 39 43 45 47 48 54 55 57 60 62 63 64 66 68 70 74 78 81 82 87 88 3603 24 27 29 30 31 32 34 37 38 39 41 47 49 51 52 56 63 67 74 97 98 3706 9 12 13 17 18 23 30 52 57 73 75 84 89 90 91 3802 4 5 6 23 24 25 26 29 31 33 35 41 42 44 48 49 51 52 53 63 67 74 76 82 85 88 89 90 91 3901 4 8 9 18 20 21 27 29 38 50 51 52 63 65 73 75 83 85 94 95 4010 15 16 17 21 29 30 32 37 47 72 77 78 96 99 4100 1 18 34 36 40 41 65 68 71 72 82 84 97 98 4200 2 5 11 15 16 17 21 27 30 33 38 39 41 43 44 45 54 61 63 70 72 80 84 89 94 95 96 99 4302 5 16 17 21 24 27 28 43 49 54 56 72 83 86 91 92 95 4403 9 10 15 23 34 35 43 44 51 53 58 62 70 71 75 76 78 80 83 84 85 87 97 99 4509 13 14 15 17 27 36 39 41 45 49 59 66 69 80 88 93 4604 13 29 33 34 39 43 58 76 78 79 85 90 94 95 99 4701 10 11 16 27 30 35 43 44 48 58 65 67 68 76 82 84 90 95 97 4842 51 52 53 54 71 72 4909 23 26 28 41 42 43 44 48 49 50 52 65 68 69 71 74 78 80 83 85 89 94 5000 1 2 11 15 25 30 31 42 43 59 60 61 64 74 76 78 79 80 81 83 87 98 99 5104 12 18 23 25 36 37 41 42 43 44 46 47 99 5206 7 13 15 17 19 27 30 36 42 47 56 57 59 64 66 69 71 76 80 81 83 88 94 97 5301 2 3 4 14 15 16 18 20 24 25 26 27 28 29 30 31 35 36 37 38 41 42 43 44 45 46 47 53 60 63 99 5406 9 38 42 52 55 57 59 65 68 71 75 89 5500 6 7 8 9 32 35 38 55 5607 9 15 17 19 20 27 30 32 33 34 36 38 40 42 43 44 46 47 52 53 55 59 60 62 64 65 68 69 71 75 81 83 84 86 87 94 96 97 98 5701 3 4 5 7 13 14 17 19 24 31 36 44 45 46 48 54 56 58 61 62 65 71 80 99 5804 11 12 18 19 29 35 37 41 51 52 61 69 88 89 94 98 5901 2 16 32 37 40 46 48 50 54 55 59 64 69 70 72 75 76 80 84 86 90 91 92 93 94 95 98 99 6000 1 3 4 6 7 10 20 21 22 25 35 36 38 40 45 48 51 52 55 56 57 59 63 64 65 69 76 77 79 80 81 86 88 89 90 92 94 6100 4 11 15 20 21 23 24 26 27 28 29 36 45 48 50 56 62 66 71 75 6202 15 16 18 19 21 24 32 35 36 42 47 48 53 54 55 59 61 64 67 73 75 83 85 95 97 98 6306 7 8 10 11 12 14 17 19 25 38 39 50 52 54 61 63 65 71 75 84 90 91 92 97 6406 7 8 16 17 18 20 21 22 25 31 36 38 39 42 43 44 49 50 52 53 55 58 59 61 62 65 66 67 68 69 73 74 78 81 92 94 96 99 6500 2 3 4 5 7 8 10 12 14 15 20 25 29 34 36 57 63 68 70 71 72 87 94 96 6606 34 39 42 44 58 63 69 78 82 91 92 93 95 6705 14 17 19 26 27 29 32 33 34 36 37 38 39 40 42 59 60 61 69 74 85 88 89 92 96 6804 11 16 20 25 27 30 32 36 41 42 51 55 57 59 60 66 70 77 78 79 83 86 94 95 6902 7 12 14 16 18 20 21 23 29 36 47 57 58 60 63 69 71 85 86 92 94 96 99 7001 2 4 5 11 13 22 29 37 38 39 40 47 48 53 55 58 63 65 67 68 69 73 78 80 83 85 90 92 98 7100 1 21 30 38 43 44 45 46 49 51 52 64 68 72 78 80 87 88 93 94 95 7200 1 5 6 8 10 16 17 19 20 27 29 30 31 38 39 42 54 56 67 70 73 86 97 7300 1 3 6 7 8 9 10 12 14 16 20 22 27 33 34 38 44 46 49 54 64 69 70 71 72 88 7401 3 8 9 14 15 17 18 20 22 23 26 32 33 36 37 38 39 40 41 43 56 59 65 67 73 75 77 78 82 83 84 88 90 91 92 93 94 95 7500 1 2 6 7 8 19 20 25 27 30 31 34 35 37 39 44 46 48

తృతీయ శ్రేణి

రోల్ నెంబర్లు:- 2545 50 81 2609 10 14 20 27 32 40 42 44 51 58 64 68 76 82 92 94 96 98 2720 35 44 48 53 60 69 70 74 82 94 2805 8 16 19 29 41 47 50 65 76 80 2904 19 44 46 52 54 56 57 65 73 83 91 92 99 3004 8 19 31 56 67 76 83 3108 34 41 53 57 58 65 88 97 3200 18 23 28 38 44 53 56 64 86 3316 32 48 55 71 77 93 3405 6 25 26 33 38 39 42 45 53 57 63 64 65 68 69 83 84 86 92 93 99 3507 22 23 29 34 42 46 49 50 51 67 69 91 3606 25 26 28 33 35 36 58 65 75 85 86 89 91 3703 7 10 11 16 20 31 37 41 45 68 69 80 86 87 96 3818 34 36 39 45 3879 80 83 87 99 3900 2 5 6 12 14 19 34 37 48 99 4022 23 24 31 35 42 74 75 82 87 92 94 95 98 4107 8 14 15 20 24 26 39 46 61 64 74 96 4206 7 18 36 48 56 60 62 69 71 74 83 88 91 92 97 98 4318 31 38 46 52 53 57 63 71 96 98 4401 5 16 20 21 24 36 40 55 88 89 95 96 4500 1 2 3 4 6 7 8 16 18 19 22 26 29 31 32 33 35 46 48 51 55 67 78 84 4601 2 6 21 22 30 38 40 57 73 84 89 92 93 96 4717 23 26 29 31 33 34 42 47 53 56 64 70 72 73 81 88 92 94 4816 23 41 45 47 56 58 60 61 63 68 69 70 82 96 4916 17 22 25 29 33 34 37 39 47 66 73 77 79 81 84 88 97 98 99 5005 8 10 12 13 19 22 38 46 47 55 62 63 66 73 77 90 95 5102 3 7 15 19 22 27 28 29 32 35 39 48 55 57 59 75 78 79 81 83 87 95 97 5201 3 10 29 31 33 48 50 52 55 63 65 68 70 72 87 93 5305 6 8 13 17 32 33 34 39 40 55 57 62 69 86 89 90 91 92 93 94 5400 1 2 10 13 40 46 70 77 78 81 94 95 5510 20 21 22 23 24 27 33 34 43 47 52 5656 77 5708 23 32 55 63 82 83 87 93 5807 24 26 32 40 42 62 76 79 83 90 95 5900 6 18 19 43 56 62 82 89 6002 5 17 28 39 42 49 61 82 83 84 6112 14 67 68 91 99 6201 6 8 11 13 20 49 65 70 74 87 90 92 93 6302 5 22 26 29 35 36 42 43 48 49 56 62 66 67 69 72 74 76 83 94 95 6400 1 4 5 11 12 13 24 37 41 56 63 75 97 6506 13 21 31 33 43 49 73 76 84 85 91 95 6603 4 5 22 26 31 46 48 51 52 55 59 64 71 73 76 81 86 6701 10 56 63 67 77 80 90 97 6817 18 45 49 80 82 97 6900 1 5 8 17 31 39 44 61 62 81 84 89 90 93 7014 20 24 30 35 49 64 66 71 75 77 79 82 87 97 7104 6 12 29 36 37 57 59 60 70 73 74 83 84 85 91 99 7203 12 13 24 28 45 53 57 75 85 7302 19 21 29 31 43 45 47 51 52 53 57 73 81 92 7407 10 27 35 52 68 69 70 71 89 96 98 99 7503 4 10 36 40 43 49 56.

పి. యు. సి. [హ్యూమానిటీస్]

మెరిట్ ప్రకారం ద్వితీయ శ్రేణి

రోల్ నెం: 7829 వి. కృష్ణన్ (సికింద్రాబాద్ సాయంకాలశాల) 7673 నలేహాబేగం (హైదరాబాద్ మహిళా కళాశాల.)

మరియు 7662 8262 7987 7659 8000 7970 7657 8423 7963 8093 8418.

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 7601 2 8 11 12 23 24 27 28 31 33 37 39 40 42 47 53 54 55 56 63 64 70 71 72 77 78 82 90 92 93 95 96 98 7702 4 7 15 17 29 31 34 35 38 41 45 48 49 51 52 55 57 60 61 62 66 67 78 84 7813 19 28 30 31 37 51 53 60 64 74 78 80 7905 10 16 18 25 26 30 31 34 46 49 50 52 53 55 56 60 62 68 72 75 78 80 86 91 97 8002 4 5 7 14 15 21 25 26 31 32 46 48 75 89 90 92 96 98 8100 2 4 9 10 13 22 27 60 71 81 90 95 96 8214 16 18 32 64 66 83 84 86 87 88 89 90 91 97 8310 43 46 70 84 86 93 97 8405 13 16 17 19 21 22 26 28 34 39 41 44 46 60 63 64 66 78 84 95 8509 35 36 38 39 40 46 48 51 52 90 8612 18 25 26 27 28 29 32 45 48 49 52 56 57 62 80 86 95 99 8835 37 39 42 50 62 67 98 8901 4 8 28 64 65 72 9005 26 32 34 35 38 39 44 55 61 90 9125 28 31 32 34 36 61 64 79 81 85 93 97 98 9200 3 6 8 17 21 22 25 35 45 47 48 52 54 62 68 75 81 82 88 9315 19 25 39 52 53 55 59 69 70 9408 21 34 35 72 85 86 91 97 99 9501 44 48 55 65 73 82 99 9615 16 27 30 37 9732 42 72 80 86 95 97 9807 10 16 21.

తృతీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 7606 7 9 13 15 17 41 45 46 51 74 80 85 87 88 91 7700 3 6 8 9 13 19 20 22 24 33 36 37 46 75 80 83 88 93 7808 9 10 14 20 21 25 26 27 38 40 42 45 55 56 57 62 65 66 67 7908 13 42 54 59 65 84 85 92 94 99 8001 3 8 9 10 11 12 23 35 37 55 58 69 71 77 78 83 81 13 23 26 30 31 33 46 58 59 61 62 70 80 84 86 89 8200 2 19 22 24 29 31 40 58 74 75 76 82 85 92 94 95 8300 1 4 12 18 22 23 24 25 35 41 42 44 49 54 65 67 69 73 75 77 83 95 99 8401 4 6 7 9 10 15 20 24 25 29 31 33 36 43 47 49 51 52 54 56 59 62 72 85 90 93 99 8510 14 16 17 20 25 30 32 37 41 44 49 67 69 71 72 73 80 81 92 93 8601 10 15 16 19 20 31 33 36 38 39 41 42 44 46 47 50 51 53 55 63 68 92 8707 10 11 12 14 15 22 23 25 27 28 32 34 36 37 39 40 46 47 56 60 61 64 66 71 92 95 8801 2 3 10 13 17 24 26 28 32 34 36 41 44 46 51 58 65 78 84 93 8909 13 16 24 25 26 29 31 32 36 37 38 39 41 45 53 55 61 62 78 92 96 9008 9 19 22 46 50 52 60 64 83 88 95 9103 5 8 15 18 21 24 26 30 33 40 45 53 58 59 62 63 75 76 80 84 91 9210 13 15 18 26 27 31 32 37 39 49 56 63 65 66 67 80 89 91 93 9317 23 24 33 48 50 54 56 58 63 65 71 72 75 87 92 9402 7 13 23 32 46 59 64 74 75 76 80 84 9519 25 30 37 45 63 64 72 85 86 91 93 9608 10 12 22 24 25 28 31 33 36 39 54 55 57 58 69 70 75 9703 9 15 17 24 25 30 31 45 58 59 60 64 65 67 69 73 84 98 9804 9 12.

యమ్.ఏ

1964 మార్చిలో ఉస్మానియావిశ్వవిద్యాలయం ఇంగ్లీషు యమ్. ఏ. (ప్రివియస్ మరియు ఫైనల్); పొలిటికల్ సైన్సు యమ్. ఏ (ఫైనల్); యమ్ ఎస్. సి. ప్రివియస్ (జియాలోజీలో నిర్వహించిన ఫలితాలు ఈ దిగువ ఇవ్వబడుతున్నాయి:

యమ్. ఏ [ప్రివియస్] ఇంగ్లీషు

రోల్ నెంబర్లు: 11 12 13 16 17 19 22 25 26 49.

ఎం. ఎ. ఫైనల్ [ఇంగ్లీషు]

మెరిట్ ప్రకారం ప్రథమ శ్రేణి

రోల్ నెంబరు: 517 సాదా నూరుల్ హక్.
518 సరస్వతీ జనార్ధన్.
521 మేరియా థెరిసా ఫెర్నాన్.

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 515 516 519 523 530 531.

తృతీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 520 522 527 528 529.

ఎం. ఎ. [ఫైనల్] పొలిటికల్ సైన్సు

ద్వితీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 698 701 702 703 707 708 710 711 714 721 728.

తృతీయ శ్రేణి

రోల్ నెంబర్లు: 696 697 699 700 704 705 709 712 715 717 719 723 724 725 726 727 730.

ఎం. ఎస్. సి. [ప్రివి]

జియాలోజీ

73 75 76 77 78 79 81 83 84 85 86 87 88 89 90 91 92 93 94 95 96 98 99 100 101.

పింప్రి ఫ్యాక్టరీ సిబ్బంది సమ్మె

పూనా, జూన్ 18

ప్రభుత్వ నిర్వహణలోని పింప్రి హిందూస్థాన్ యాంటి బయాటిక్స్ కర్మాగారపు సిబ్బంది నేటి ఉదయము 6 గంటల నుండి సమ్మెకు పూనుకొన్నారు.

పింప్రి కర్మాగారంలో పనిచేస్తున్న 1800మందిలోను 1600మంది నేడు సమ్మెకు పూనుకొన్న సిబ్బంది సంఘానికి చెందినవారు.

గత అక్టోబరులో పారిశ్రామిక న్యాయస్థానంవారు కార్మికుల వివాదానికి సంబంధించి కొన్ని తీర్పులనిచ్చారు. సిబ్బందిసంఘం వలదంటున్నాకూడా దానిపై సుప్రీంకోర్టుకు అపీలు చేసుకోబడింది. పాలకవర్గం వైఖరులు సహకార పూర్వకముగా లేనందున సిబ్బంది సంఘం సమ్మెకు పూనుకున్నదట.

పూదమంది పోలీసులు కాపలా ఉంచబడ్డారు.

గోలకొండ పత్రిక వ్యాసానుబంధం

హైదరాబాదు * 14 - 6 - 1964 * ఆదివారము

భారత సైనిక నర్సింగ్ సర్విస్

భారత సైనిక నర్సింగ్ సర్విస్ ఈ దేశంలోని యువతులకు ఆకర్షణీయంగానూ, లాభసాటిగానూ ఉండే వృత్తిని సమకూర్చటానికి తోడు ఉత్తగా|తులకూ. దేశానికి |శద్ధాభక్తులతో సేవ చేయటానికి సదవకాశాన్ని గూడా సమకూరుస్తుంది.

సైనిక నర్సింగ్ ఆఫీసర్లు శాంతి ప్రదేశాలలోని ఆసుపత్రులలో సేవ చేయటమేగాకుండా, యుద్ధ ప్రాంతాలలోని ఆసుపత్రులలో గూడా విధులను నిర్వహిస్తారు. గాయపడిన సైనికులకు చిరునవ్వుతో ఆర్ద్రహృదయంతో, నేర్పుతో సేవచేసే నర్సు కనబడినపుడు సగం వ్యాధి తగ్గినట్లనిపిస్తుంది. ఆ విధంగా సైనిక నర్సింగ్ ఆఫీసర్లు సైనిక ధైర్య సాహసాలు తగ్గిపోకుండా చూడటంలోనూ, వారు వ్యాధి నుంచి కోలుకొని తిరిగి ఆరోగ్యవంతులయేటట్లు చేయటంలోనూ ఎంతో ముఖ్యమయిన పాత్రవహిస్తారు.

సైనిక సర్సింగ్ నర్విసును 1888 లో ప్రారంభించారు. ఆ యేడే, బ్రిటిష్ సైనికుల ఆసుపత్రులలో పని చేయటానికి ఇంగ్లండు నుంచి శిక్షణ పొందిన సైనిక నర్సుల తొలి బృందం ఈ దేశానికి వచ్చింది. ఆ సర్విసులోకి భారత దేశపు నర్సులను చేర్చుకోటంతో దానికి 1927 లో భారత సైనిక నర్సింగ్ సర్విసు అన్న పేరు వచ్చింది. 1940 లో భారత నర్సింగ్ సర్విసును భారత సైన్యములో కలిపేశారు; అంతటితో అది భారత సైన్యంలో భాగంగా తయారైంది. ఈ సర్విసు సభ్యులకు కమిషనుడు ఆఫీసర్ల హోదా యిచ్చి, వారికి నర్సింగ్ ఆఫీసర్లు అన్న పేరిచ్చారు. రెండు ప్రపంచ సంగ్రామాలలోనూ వీరు దేశ, విదేశాలలో ఘనముగా సేవ చేశారు.

ఈ సైనిక నర్సింగు సర్విసుకు గాను |పొబేషనరీ నర్సులకు శిక్షణ యివ్వటానికి ఢిల్లీ, పూనా, జలంధర్, లక్నోలలోనూ, బొంబాయిలోని భారత నౌకాదళ ఆసుపత్రి "ఆశ్విని" లోనూ ఐదు పాఠశాలలు వున్నాయి. పూనాలోని పాఠశాలను సైనిక నర్సింగు కళాశాలగా పెంచాలనీ, దానిలో నాలుగేళ్ళ బి. ఎస్. సి. (నర్సింగ్) డిగ్రీ కోర్సును ప్రారంభించాలనీ, యిప్పుడు నిశ్చయించారు. |పొబేషనర్ నర్సుల పాఠశాల నొకదాన్ని సికిందరాబాదులో ప్రారంభించాలని అనుకుంటున్నారు.

ఈ పాఠశాలలలో మూడేళ్ళ శిక్షణనూ, కళాశాలలో నాలుగేళ్ళ శిక్షణనూ విజయవంతంగా పూర్తి చేసిన తర్వాత. వీరిని సయినిక నర్సింగ్ సర్విస్‌లో లెఫ్టినెంటు హోదాలో రూ. 800-10-880 జీతపు స్కేలుతో నియమిస్తారు. సయినిక నర్సింగ్ కళాశాల నుంచి పట్టభద్రులయినవారికి ఈ హోదా ఒక యేడాది ముందు నుంచి ఇచ్చినట్లుగాపరిగణిస్తారు. జీతం, ప్రమోషన్, సీనియారిటీ మొదలయినవి నిర్ణయించటంలో దీన్ని గణనకు తీసుకుంటారు. కమిషన్ హోదా మంజూరు చేయబడినపుడు వారికి జీతానికితోడు, స్పెషల్ డిస్టర్బెన్స్ ఎలవెన్సు అరంకములో యిచ్చే యూనిఫారం ఎలవెన్సు, వార్షిక "అప్-కీప్ ఎలవెన్సు". ప్రభుత్వోద్యోగులకిచ్చే ఇతర ఎలవెన్సులు యిస్తారు అంతేగాక ఉచితముగా నివాసగృహం (ఫర్నిచర్ తోసహా) వంట రెడీ. నీరు. విద్యుచ్ఛక్తి మొదలయినవి సమకూరుస్తారు.

యుద్ధంలో సేవచేస్తున్నపుడు వీరికి కమిషనుడు ఆఫీసర్లకు సమకూర్చే సౌకర్యాలన్నీ యిస్తారు. కెప్టెన్ హోదా వరకూ |ప మోషన్‌లు కాలక్రమేణాను అతరువాత ప్రమోషన్‌లు ఎన్నిక పద్ధతిని జరుగుతాయి. మా|టన్-ఇన్-చీఫ్ ఆధిపత్యం కింద ఈ సర్విస్ ఉంటుంది. ఈ మెకు బ్రిగేడియర్ హోదా యిస్తారు. ఈ హోదా జీతపుస్కేలు రూ. 1050-50-1200.

ఈ పాఠశాలలో శిక్షణపొందిన ప్రొబేషనరీ నర్సులకు తోడు ఈ సైనిక నర్సింగు సర్విసులో (శాశ్వాలికం) అర్హతలు గల నర్సులు గూడా సరాసరిన ప్రవేశించ వచ్చును; దీనిలో సేవ చేస్తుండగా రిగ్యులర్ కమిషనును పొందవచ్చును. కేంద్ర |పభుత్వములోనూ, రాష్ట్ర |పభుత్వాలలోనూ సేవ చేస్తున్న నర్సులు గూడా డిప్యుటేషను మీద [మొదట్లో మూడేళ్లకు] దీనిలో |పవేశించవచ్చును. జీతం, హోదా విషయాలలో అవి సివిల్ సర్విసులో వారు సేవ చేసిన కాలంలో |పతి మూడేళ్ళకు ఒక యేడాది చొప్పున ముందు నుంచి మంజూరు చేసినట్లు పరిగణించబడుతుంది. సైన్యములో వారు సేవచేసిన కాలాన్ని, సివిల్ ఉద్యోగాలలో జీతము, |పమోషను, పింఛను మొదలయినవి నిర్ణయించటంలో గణనకు తీసుకుంటారు.

సైనిక నర్సింగు సర్విసులో జీవితము అతిశ్రద్ధాభక్తులు, సేవాతత్పరతతో కొనసాగించబడుతుంది. సివిలియన్ నర్సులలో చాలా మంది జీవితమంతా ఏదో ఒక ఆసుపత్రిలోనే గడుపుతుంటారు. అలాగాకుండా సైనిక నర్సులకు దేశాన్నంతా చూడటానికీ, విదేశాలకు వెళ్ళటానికీ అవకాశం లభిస్తుంది. అంతేగాక, దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వహిస్తున్న వారికి సేవ చేశామన్న గొప్ప సంతృప్తి వారికి కలుగుతుంది. "నా శిక్షణ సైనిక నర్సుగా కావాలన్న నా నిర్ణయం, యిటువంటి పరిస్థితికి సంసిద్ధంకావటమే" అని ఒక నర్సు చైనా దురాక్రమణను |పతిఘటించిన సైనికుల తొలి బృందం 1962 లో తన వార్డుకు వచ్చినపుడు అన్నది.

హిమాచల ప్రదేశ్‌లో సహకారోద్యమం:

బంగాళాదుంపల మార్కెటింగు సౌకర్యాలు

గుండ్రంగావుండే మేలిరకము పెద్ద బంగాళా దుంపలను అందరూ రుచిమాసే వుంటారు. కాని, దేశంలో మేలిరకంబంగాళా దుంపలు హిమాచల |పదేశ్‌లో మహాసు జిల్లాలో పండుతాయని చాలా మందికి తెలియదు. హిమాచల ప్రదేశ్‌లో అయిదువేల నుంచి పదివేల అడుగుల వరకూ ఎత్తైన ప్రాంతాలలో బంగాళా దుంపలు పండిస్తున్నారు. మహాసు బంగాళా దుంపకు తెగులు సోకదు. దేశంలో పలు |ప్రాంతాలలో వీటికి హెచ్చు గిరాకీవుంది. హిమాచల ప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే పది, పన్నెండు లక్షల మణుగుల బంగాళా దుంపలలో హెచ్చుభాగం మహారాష్ట్ర, గుజరాత్, మైసూరు, పశ్చిమ బెంగాలు, మధ్య ప్రదేశ్, ఉత్తర |ప్రదేశ్, పంజాబు, ఒరిస్సా, ఢిల్లీలకు ఎగుమతి అవుతున్నాయి.

రైతులు పంట బాగా పండించినంతమాత్రాన|పతిఫలం హెచ్చుగా వుండకపోవచ్చు. మార్కెటింగ్ సౌకర్యాలు సరిగా లేని కారణము చేత తరచుగా రయితులకు తమ పంటకు గిట్టుబాటు ధర లభించదు. ఇటీవలి వరకు హిమాచల |పదేశ్‌లో బంగాళా దుంపలు పండించే రయితులందరు |పయివేటు వ్యాపారుల చెప్పుచేతలలో ఉండవలసి వచ్చింది. పంటను పొలము నుంచి రయితులు స్టేషనుకిచేరవేయడానికి రవాణా సౌకర్యాలు సరిగా లేనందున రయితులు తమ పంటను స్థానిక వ్యాపారులకు మణుగు రూ. 8ల నుంచి, రూ. 6ల వరకు ఏదో ధరకు విక్రయించే వారు. ఆ స్థానిక వ్యాపారులు ఆ పంటను పట్టణాలకు తరలించి మణుగు బంగాళా దుంపలను రూ. 12ల నుంచి రూ. 16ల వరకు అమ్ముకుంటూ హెచ్చు లాభాలను పొందుతున్నారు. 1949వ సంవత్సరంలోని సహకార సంఘాలను పునర్వ్యవస్థీకరించారు. మొదట్లో ఈ సహకార సంఘాలు తమ సభ్యుల నుంచి పంటను కొనుగోలు చేసి కైలాస్ జిల్లా సహకార సమాఖ్యకు అందచేసే వారు. ఆ సమాఖ్య ఆ పంటను సిమ్లాలోని కమీషను వ్యాపారులకు అమ్మేది. సిమ్లా వ్యాపారులు తమకు తోచినధరకు సరుకును ఖరీదు చేస్తూ వుండడంవల్ల, ఈ పద్ధతివల్ల కూడ అసలు సమస్య పరిష్కారము కానేలేదు. కాని 1958-59 సంవత్సరంలో సహకార సంఘాలు మార్కెటింగు రంగాల్లో కొత్త పుంతలు తొక్కి ఈ సంఘాలు పంటను దళారులకు అమ్ముకుండా సూటిగా వాడకందారులకు విక్రయిస్తూ వచ్చేరు. మొదట్లో ఇవి పెద్ద అడ్డంకులనే ఎదుర్కోవలసి వచ్చింది. అయినా నిరాశ చెందక వ్యాపార సరళిలో అవసరమయిన అనుభవాన్ని గడించి రైతునకు హెచ్చు |పతిఫలం ముట్టచెప్పుతూ విజయం సాధించేయి.

సహకార మార్కెటింగ్ సమాఖ్య 1958-59 సంవత్సరంలోరూ. 13 లక్షలు విలువయిన దాదాపు79వేల మణుగులబంగాళా దుంపలను విక్రయించే 1963-64 నాటికి వాటి అమ్మకాలు 1 లక్ష 9 వేల మణుగులకు హెచ్చేయి. వాటి విలువ 51 లక్షలు రూపాయలు. సిమ్లా వ్యాపారులతో నిమిత్తం లేకుండా హిమాచల్ మార్కెటింగ్ సమాఖ్య, కైలాస జిల్లా సహకార సమాఖ్య బంగాళా దుంపల మార్కెటుపయి ఆధిపత్యమును సంపాదించాయి. 1963-64 లో బంగాళా దుంపల సహకార మార్కెటింగ్ సంఘాల సమాఖ్య 1 లక్ష 10 వేల రూపాయలు నికర లాభమును ఆర్జించింది.

రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగులు కూడ ఈ ఎరువులను, విత్తనములను, మేలిరకం వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేయడం ద్వారా రైతులకు ఎంతగానో తోడ్పడుతున్నారు. 1963-64 లో రైతునకు వ్యవసాయ శాఖ వద్ద నుంచి 2.75 లక్షల రూపాయలు అప్పులుగా ముట్టాయి.

రయితులుకూడా అప్పుడప్పుడు సమావేశమయి తమ సమస్యలను చర్చించుకుంటూ వచ్చే పంటకాలానికి వధకాలురూపొందించుకుంటూ వుండడం కూడా కద్దు. సహకార మార్కెటింగ్ సౌకర్యాలను వినియోగించుకోడం యెలా లాభదాయకమో వివరించే కరపత్రాలను పుస్తకాలను రయితులకుఅందజేస్తున్నారు. గుజరాత్, ఢిల్లీ తదితర |ప్రాంతాల్లో మార్కెటింగ్ శాఖోద్యోగులు ఎప్పటికప్పుడు బజారు ధరలను సహకార మార్కెటింగ్ సమాఖ్యకు తెలియజేస్తూఉంటారు. ఆకాశవాణి సిమ్లా కేంద్రము దేశములో వివిధ |ప్రాంతాలలో బంగాళా దుంపలకు పలుకుతున్న ధరలను |పతిరోజూ |పసారము చేస్తోంది. హిమాచల |పదేశ్ రవాణాశాఖ, రైల్వేలు, బంగాళా దుంపల రవాణాకు అధిక |ప్రాధాన్యాన్నిచ్చి |పోత్సహిస్తున్నాయి.

ఈ సహకార మార్కెటింగ్ సమాఖ్య కృషి ఫలితంగా హిమాచల రయితులకు ఎనలేని లాభము ఒనగూరుతోంది. అంతేకాదు. సహకారోద్యమ వ్యాప్తికి అది పటిష్ఠమయిన పునాది కూడా.

ప్రణయిని

మత్తెక్కించే
మమతను రేకెత్తించే
విష సదృశ విరహాగ్నిలో
కాలిపోవు ప్రేమికుడు.

|ప్రేమ హృదయ భాండము
నా కందకుండ జేతువేల?
తలకడ సంద్రము నిడుకుని
తలబాదుకు చావనేల!

కన్నెల మందల నెన్నోజూసి
నీ కన్నులలో జిక్కువడితి
సామాన్య సౌందర్య రాశివైనా
నీ కన్నులలో బందీనైతి.

|ప్రేమికులు కన్నీటి తర్పణము
కావించే దృశ్యాల కాంచి
అయ్యో! పాపము కాబోలని
అపహేళన గావించితి!

యేడాకైకి కవలల పుట్టించే
జంటకేల |ప్రేమ గోలే?
సజీవ యంత్రాల వోలె
చావలేక గతుకుల |బతుకీడ్చే
వారికేల యీ |ప్రేమ లీల!

|ప్రేమించిన యిరువురిలో
యేవోకరో కాకపోతే యిద్దరో
చావాలని |వాసిడింది.
అప్పుడే అది |ప్రేమఅంట

అవుతుందంటారు |ప్రేమించని వారు!!

|ప్రాణానికి |ప్రణయానికి
విడదీయరాని సంబంధం
విడిపోయిన తరువాతే
మనగలుగును కలకాలం.
అంత్యకాలము సమీపించి
అంతిమ ఘడియలు సమీపించి
అంతముందే అమృత ఘడియల్లో
నీ కను నీడల్లో మరణిస్తా!!
చావంటే అందరికీ భయం
తియ్యగా ఉంటుందని కొందరికే తెలుసు!
చనిపోయినవారు నిజం చెప్పలేరు ఏనాటికి
చనిపోవనివారు తెలుపు నిజం చేదు అందరికీ!!

శ్రీ పి. వి. రంగారావు

నివాళి

ఎవ్వాని హుంకృతిక్రోవ్వాడిమై నాటి
భారతనిగళమ్ము |బద్దలయ్యె
నెవ్వాని చిరునవ్వువువ్వులో నేటి భా
రత వైభవము మకరంద మయ్యె
నెవ్వాని నుడితీరు కవ్వముచే నాటి
భారతహృది సుధాభాండ మయ్యె
నెవ్వాని యునికి యై నేటి భారత యశ
స్సున నెల్ల భూమికి మునుపలయ్యె

నఖిలకల్యాణకరుడగు నట్టి "జవహ"
రస్తమించునటుల్ చేసినట్టి విధిని
పిచ్చిశివు డొక్క తల గోసి విడిచె గాని
యన్నితలల నటికిన నన్యాయ మున్నె!

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తి

కథానిక:

ప్రేమలేఖ

శ్రీ దూపాటి సంపత్కుమారాచార్య

ఇందిర మనసులో మనసు లేదు. ఎంతకు తెగించాడు? ఎంతవరకొచ్చిందీ కథ! ఈ ఆలోచనల్లో ఇందిరకు విసుగు పుట్టింది. ఈ రోజుల్లో ఆడపిల్లయి పుట్టడం కన్నా! — (ఆ ఖాళీ మొగవాళ్ళు నింపగూడదు!) చిరాకుతో గడియారము చూసింది. తొమ్మిదేఅయింది. కాలేజీ పదిగంటలకు. మళ్ళీఒకసారి ఆ అబ్బాయి |వాసిన ఉత్తరము చదవాలన్పించింది.

|పియమైన ఇందూకు!

నీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేసింది. (పిచ్చివాడైనా త్వరగా అయితే బాగుండును— జాల్నాకో మరే మెంటల్ స్పెషలిస్టు దగ్గరికో పంపించవచ్చు!) నీవు వయారంగా ఒక చేతిలో బుక్సు తోటి ఇంకో చెయ్యి విలాసంగా ఊపుతూ కాలేజీలోకి అడుగు పెట్టావంటే చాలు! నా హృదయ ద్వారాలు తెరచు కుంటాయి. మరెప్పుడో దాన్లో నీ |ప్రవేశం! (ఇక్కడో వక్యం. లేదా గేయం |వాసివుంది. అందులో అతని విరహవేదనంతా. పాత కావ్యపద్ధతిలో. నవ్యభావ కవిత్వంలో నింపివుంది. అది మాత్రం ఇందిర చదువ లేదు) పాల ముంచినా నీట ముంచినా నీదే భారం! నీ జవాబుకు ఎదురు చూస్తూ వుంటాను. "శంకర్".

పోకిరీ వేషాలు; కాకపోతే ఏమిటి? వీడు నన్ను |ప్రేమించేస్తున్నాడుట! |ప్రేమ అంటే సినిమాలల్లోలాగ క్షణంలో జరిగి పోయే ఘట్టమని మగవాళ్ళ ఉద్దేశ్యం. అయితే జీవితాంతం విషాద సంతోషాల్లో ముంచే జీవిత రంగపు చరమ ఘట్టం అని వాడవాళ్ళ ఊహ!

"స్త్రీ సహజాలంకారంసృష్టికి" నిజమే అందుకే ఇందిర అద్దంలో తన అందం చూసుకుంది. నిజమే ఇంత అందగత్తెను గాబట్టే ఆ అబ్బాయి "మనోజ దారుణ శిలీముఖాల్తో" కొట్టబడ్డాడు! ఇంకాసేపుంటే ఇందిరకు తెలుగు కవిత్వం వచ్చే |ప్రమాదం లేకపోలేదు!

"సిగ్గు లేకపోతే సరి! యీ మగవాళ్ళంతా యింతే!" విసుక్కుంది ఇందిర. "దానికి |ప్రతీకారమేమిటి? ఇంటికి పిలిపించి నాలుగు మంగళహారతు లివ్వడమా! రమ్మని ఉత్తరము రాసి నాన్నగార్కి తెలీబర్చటమా!

[వాళ్ళనాన్న వస్తాడు! శంకర్ లాంటి పది మందిని ఒక్కచేత్తో విసిరేస్తాడు. రాముడు ఏడు తాడి చెట్లు ఒక్కబాణంతో పడేసినట్లు!]

పోనీ సరళా వాళ్ళనీ ఉపాయం అడిగితే? అమ్మో వాళ్ళు |ప్రాపగాండా చెయ్యరూ! |పిన్సిపాల్‌కి యీ ఉత్తరము చూపిస్తే మరుక్షణంలో శంకర్‌కు కాలేజీనుంచి ఉద్వాసన తప్పదు. కాని దానివల్ల తన కొరిగే దేముంది? అతనా కాలేజీలోనే వుండాలి. తనను గూర్చి తెల్సుకోవాలి. ఒక వేళ తన నిరాకరణ మూలకముగా అతడు నిజంగా పిచ్చివాడైపోతే! పీడ విరగడయి పోతుంది. అయినా అంత మజ్నూ లయ్యేటంత |పతిభ యీనాటి |ప్రేమికుల కెక్కడిది?

ఎలాగైనా నాన్నగారికీ ఉత్తరము చూపించి అతనికి బుద్ధిచెప్పించాలి అనుకుంది ఇందిర. అయితే ఆ ఉత్తరం వాళ్ళ నాన్నగారికి చూపించాలి, తానేమనుకుంటోందో ఆయనకు తెలియాలి.

"ఏమమ్మా! కాలేజీ టైం అయితే అలా కూర్చున్నావేం!" వాళ్ళ నాన్నగారు లేచివచ్చారు! ఆయన్ను గురించి తేలికగా చెప్పాలంటే ఆయన ఆరోగ్యంగా వుండే డబల్ మనిషి. లావుగా ఆయన చెయ్యి మీద పడంగానే ఇందిరకు ఏడుపు పొంగివచ్చింది. ఏడుస్తూనే ఆ ఉత్తరం చూపించింది. ఆయన అదంతా చదివి "ఇందుకా నువ్వు ఏడ్చేది? ఛాఛా తప్పుగదూ! ఇంతకీ ఆ పిల్లవాణ్ణి నాకు చూపించు తర్వాత నే చూసుకుంటాను" (ఆ చూసుకోటము ఏమిటో ఇందిరకు బాగా తెలుసు!) ఇందిర లేచి పుస్తకాలు సర్దుకొని కాలేజీకి వెళ్ళామని బయటికి వచ్చింది. ఎదుగున వీధిలోంచి లోపలకు గంతేసి "నాన్నగారూ వాడేనండీ"అంది. "ఎవరూ ఆ కాలరు పయికెత్తిన అబ్బాయా! వాడివెంట ఎవరో ముగ్గురు వస్తున్నారే. సరేకానీ వాళ్ళని మనింట్లోకి పిలిచి నన్ను పరిచయము చెయ్యి. నువ్వేమో దొడ్డి దారిన కాలేజీకి వెళ్ళు!" అన్నారు వాళ్ళ నాన్నగారు.

ఇందిర వాకిట్లో నుల్చొని తర్వాత జరిగేఘట్టము ఆలోచించుకొంటోంది. చిన్న స్టంటు జరుగుతుంది లేదా.... అనుకుంటుండగానే వాళ్లు మరీ దగ్గరయ్యారు. శంకర్ గారూ నమస్కారమండీ! రండి మా యింటికి!"

శంకర్‌కు మనసులో పిడుగు బడ్డట్లయింది. మగవాళ్ళను అసహ్యించుకునే ఇందిర, అందముగా కన్పించి ఊరించే ఇందిర తనను పిలుస్తోంది. ఇంతకన్నా మంగళకరమయిన వేళ యింకోటుంటుందా? కానీ వెంట ముగ్గురు తగలబడ్డారే. వాళ్ళని ఒదిలి పెట్టడము ఎలా? కానీ ఇదీ ఒకందుకు మంచిదే; ఒక |ప్రముఖ తెలుగు రచయిత అన్నాడు "సారాకొట్టుకు తోడులేందే- సానికొంపకు తోడు పెట్టుకొని పోగూడదని".

కానీ యీ స్నేహితుల్తో ఒక చిక్కువుంది. వాళ్ళున్న సమయాలలో లేకుంటే మంచిదనీ, వాళ్ళు లేనప్పుడు ఉంటే మంచిదనీ అనిపిస్తుంది. కానీ వెళ్ళాము వాళ్లున్నారు గాబట్టి ఉత్తరం సంగతి ఎత్తదు. అనుకుంటూ శంకర్ ఆ యింట్లో అడుగుపెట్టాడు.

"కుడికాలు ముందుపెట్టు శుభమా అని!" ముసిముసి నవ్వులతో రహస్యంగా అంటున్నానను కోని బిగ్గరగా అనేశాడు రామం. నలుగురూ కుర్చీల్లో కూర్చున్నాక "వీరేనండీ మా నాన్నగారు ధర్మరాజుగారు" ఇందిర నవ్వుతూ నలుగుర్నీ పరిచయం చేసింది. శంకర్ గుండెల్లో రైళ్ళు పరుగెత్తాయి. వీరు ధర్మరాజా? యమధర్మరాజా అన్న అనుమానం ఆయన్ను చూసిన అందరికీ గల్గింది.

"చాలా సంతోషంగా వుందండీ మీరంతా మా యింటికి వచ్చినందుకు!" అంటూ ధర్మరాజుగారు ఒక కుర్చీలో కూర్చున్నారు.

"అయితే శంకర్‌గారూ! మీరేగా యీ వుత్తరం |వాసిందీ మా అమ్మాయికి!? శంకర్‌కు చలీ, జ్వరం, వణుకూ ఎక్కువయింది. ఒళ్ళంతా తేళ్ళూ

(4 వ పేజీ చూడుడు)

ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమి

తిలక్‌రోడ్ - హైదరాబాద్

ఇండియాలోని |పముఖ కళాకారునివద్ద లేక సంస్థలో ఉన్నత శిక్షణ/అధ్యయనమునకు యోగ్యులైన కళాకారులు / కళాభిమానులైన విద్యార్థులకు పది నెలలకు |పతి నెల రు. 200/- చొప్పున రెండుస్కాలర్‌షిప్పుల నిచ్చుటకు ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ |పతిపాదించి యున్నది. తృప్తికరమైన అభివృద్ధినిబట్టి యీ స్కాలర్‌షిప్పు మరో సంవత్సరమునకు రెన్యూ చేయబడును.

దిగువ నుదాహరించిన యోగ్యతలు కలిగియున్న వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. అభ్యర్థి 1-7-64 కు 25 సం. లోపు వయస్సు కలిగియుండవలెను.
2. ఏదయిన గవర్నమెంట్ ఆర్టు స్కూల్ లేక ఆంధ్రప్రదేశ్ |పభుత్వముచే గుర్తించబడిన స్కూల్ నుండి చిత్రరువు, శిల్పములలో డిప్లొమా |పొందియుండవలెను. ఎన్నిక కమిటీచే పరిశీలించబడు సమానమైన ఏ యితర యోగ్యత.
3. అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ నివాసులై వుండవలెను.

నిర్ణీత ఫారములను దరఖాస్తుపైన (స్వంత అడ్రసు స్టాంపులుగల కవరుతో) అకాడమీనుండి పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను గౌరవ కార్యదర్శికి 30-6-64 లోపు అందజేయవలెను. ఇంటర్‌వ్యూకు పిలిచిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చుపై హాజరుకావలెను.

దివాన్‌దేవిడిపద్ద నేడే ఆదివారం ఉ॥ 10 గం.

వేలం అమ్మకం

పడగొట్టబడిన ఫ్లాటర్ ప్యాలెస్ వస్తువులు, రంగూన్ టేక్‌వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటికీలు, ఐరన్ బీమ్స్, గర్డర్లు సైజులు 24'×15"×5"; 18'×9"×5"; 22'×5"×2½"; 26'×6"×8" 15'; 12'×6"×8"; 10'×4"×2" కరుగే టెడ్ బ్లాక్ షీట్స్ పాలిష్డు సాబాన్ రాళ్లు మరియు యితర అనేక రకముల వస్తువులు, ఫర్నీచర్, |కాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు, వంకాలు, కుట్టుమిషన్, టైప్‌రైటర్ ఉపయోగించిన ఫర్నీచర్ గృహోపకరణ వస్తువులు.

జె. మూసా అండ్ సన్స్ ఆక్షనీర్స్

ఫోన్: 44111

30 సం॥ల అనుభవం

అనేకవేల మందికి బాగుచేసినాము

వరి బీజము(బుడ్డ)బోదబుడ్డవ్రోధులకు

ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.

పేరములకు

రే అండ్ కో (రిజిస్టర్డు)

అసుపత్రి, నయా బస్ డిపో వద్ద,

గౌలిగుడా హైదరాబాదు. ఫోను: 42870



వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

14-6-1964 ఆదివారము నుంచి 20-6-1964 శనివారం వరకు

గ్రహగతి: మేషములో గురుడు-వృషభములో కుజ, బుధులు 14 వరకు రవి-మిథునములో శుక్ర, రాహువులు- 14 నుంచి రవి-ధనుస్సులో కేతువు-కుంభములో శని-కర్కాటక, సింహ, కన్యా, తులలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. లాభము ద్విగుణీకృతముగా ఉటుది. సౌఖ్యము కూడా ద్విగుణీకృతముగానే ఉటుంది. కాని కలహము, అపవాదు విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 14 వరకు భీతి 14 నుంచి సంపద. 17,18,19 20 తేదీలు మంచివి. అశ్విని-వ్యాపారాది ఉద్యోగ మూలక ధనలాభము. 15 బంధుదర్శనము రాజజనల్లాపము 16 ఇష్టమిత్రగోష్ఠి శుభమైన వస్త్రధారణ. 20 బంధుదర్శనము ధనలాభము. భరణి-సంగీత సాహిత్య సరస సల్లాపముల యందు ఆసక్తి. 16 బంధుదర్శనము అధిక వ్యయము ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము. కృత్తిక-స్వప్రజ్ఞాకార్యాలోచనము. 16 బంధుదర్శనము వ్యర్థముగా తిరుగుట 17 ఇష్టమిత్రగోష్ఠి నీచకార్యప్రీతి.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. ఉద్రిష్టము కలసి వస్తుంది. కాని కలహము, భేదము, నిర్బంధ పరిస్థితి, వైరము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి 14 వరకు చలనము 14 నుంచి భీతి, 14,19 20 తేదీలు మంచివి. రోహిణి-ఆకస్మిక ధనవ్యయము 16 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కలసివచ్చినపనిచెడుట. మృగశిర-కించిద్ధనలాభము. 17 బంధుదర్శనము పుణ్యకర్మాచరణము 18 ఇష్టమిత్రగోష్ఠి చోరభీతి.

మిథునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆరోగ్యముతోపాటు అనారోగ్యము కూడా ఉటూనే ఉటుంది. కాని కుటుంబ పీడ ఇనుమడించిన భీతి, సంతాపము సంప్రాప్తమవుతవి. 14 వరకువ్యయం 14 నుంచి లాభము. 15,16 తేదీలు మంచివి. ఆర్ద్ర-రాజకీయ వ్యవహార భీతి. 14 ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయం. 18 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి శరీరపీడ. పునర్వసు-రాజకీయ వ్యవహారాటంకము. 14 బంధుదర్శనము ధననిక్కచ్చి. ఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 18 బంధుదర్శనము సత్కళాశ్రవణము 19 ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ.

కర్కాటకం:

పునర్వసు 4 వ పాదము, పుష్య, మి, ఆశ్లేష.

ఈ వారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది జయ పదమైనకాలము. ఐశ్వర్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. సంతోషము ద్విగుణీకృతముగాఉంటుంది. కాని ధననాశము, హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 14వరకు ఆరోగ్యము 14నుంచి వ్యయము. 17, 18 తేదీలు మంచివి పుష్యమి-నూతన వ్యాపార ప్రయత్నము 14 బంధుదర్శనము కాలాతిక్రమణ భోజనము 15 ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము 19 బంధుదర్శనము నాటకములు సినిమాలు చూచుట. ఆశ్లేష-ఆకస్మిక రాజసన్మానము. 15 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కామచింత 20 ఇష్టమిత్రగోష్ఠి కేళీ విలాసము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. శత్రువులు నశించిపోతారు. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటవి. కాని ధననాశము. క్లేశము, దండుగలు సంప్రాప్తమవుతవి. 14 వరకు జయము 14 నుంచి ఆరోగ్యము. 19,20 తేదీలు మంచివి. మఘ-యత్నీకృత కార్యసాధనము, 15 బంధుదర్శనము సుఖభోజనము. 16 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 20 బంధుదర్శనము ధనలాభము. పుబ్బ-నూతన కార్యనిర్మాణము. 16 బంధుదర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠిస్వకార్యానుకూల్యము. ఉత్తర - మిత్రజన సల్లాపము. 16 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము 17ఇష్టమిత్రగోష్ఠి వృథాశ్రమ.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త, 1,2 పాదములు.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. కాని ద్విగుణీకృత హాని, కార్యవిఘ్నములు. అవమానము, విరోధము, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 14 వరకు దరిద్రదశ 14 నుంచి జయము. హస్త-వంచకులయిన మిత్రులవల్ల మోసము. 17 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. చిత్త-విచిత్ర వస్తులాభము. 17 బంధుదర్శనము సాధుజనసందర్శనము. 18 ఇష్టమిత్రగోష్ఠి విచిత్రవస్తు సందర్శనము.

తుల:

చిత్త 3,4 పాదములు, స్వాతి విశాఖ 1,2,3 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. స్త్రీ లాభము ఒనగూడుతుంది. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని సంతాపము, భీతి, పీడ సంప్రాప్తమవుతవి. 14 వరకు అనారోగ్యము 14 నుంచి దరిద్రదశ. 14వ తేదీ మంచిది. స్వాతి-యత్నీకృత కార్యాలస్యము. 14 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్య ప్రయత్నము 18 బంధుదర్శనము మృదుమధుర పదార్థ భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఇతరుల వలన శ్రమ. విశాఖ-క్రయవిక్రయమూలక ధనలాభము. 14 బంధుదర్శనము ధన వ్యవహారములో ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట. 18 బంధుదర్శనము ప్రయాణ తొందర 19 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

వృశ్చికం:

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. కలహము, భీతి, పొరపాటు, వ్యసనము. ద్విగుణీకృత అనారోగ్యం, దుఃఖము సంప్రాప్తమవుతవి. 15,16 తేదీలు మంచివి. అనూరాధ-మిత్రజన వశకార్యానుకూల్యము 14 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నం. 16 ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష. 19 బంధుదర్శనము నాట్యదర్శనము, జ్యేష్ఠ-యత్నకార్యదీక్ష. 16 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 20 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము. అభరణప్రాప్తి యుండగలదు. సంపద ద్విగుణీకృతముగాఉంటుంది. కాని క్లేశము, ఇనుమడించిన భీతి సంప్రాప్తమవుతవి. 14 వరకు లాభవము 14 నుంచి చిత్తచాంచల్యము. 14, 15,16 తేదీలు మంచివి. శతభిషం-ప్రాణమిత్ర వైషమ్యము. 14 ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము. 18 బంధుదర్శనము దూరవార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు. పూర్వాభాద్ర-ధనవిషయమై ప్రయత్నము. 14 బంధుదర్శనము. ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి అలసట. 18 బంధుదర్శనము శుభవార్తా ప్రసంగము 19 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము.

మీనం:

పూర్వాభాద 4వ పాదము, ఉత్తరాభాద, రేవతి.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది కాని కలహము, విడువని వ్యయము శోకం, సంప్రాప్తమవుతవి. 14 వరకు సంపద 14నుంచి లాఘవము. 15,16,17,18 తేదీలు మంచివి. ఉత్తరాభాద-రాజకీయ వ్యవహారజయము. 14 బంధుదర్శనము ధనలబ్ధి. 15 ఇష్టమిత్రగోష్ఠి తొందర పనులు. 19 బంధుదర్శనము వర్తకజన స్నేహము. రేవతి-రాజకీయ వ్యవహారజయము 15బంధుదర్శనము ధనలాభము. 20ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణములేక జ్వరపీడ. ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

చెన్నడూ - జాకీ

జాకీ చెన్నడి ముద్దు కుక్క పిల్ల. అది ఒక రోజు ఎక్కడికో తప్పించుక పోయింది. చెన్నడు ఎక్కడ వెదికినా జాకీ దొరకలేదు. ఇంట్లో గాదె వెనుక చూశాడు. ఇంటి చుట్టువక్కల వెదికాడు. ఎక్కడా కూడా జాకీ కనిపించ లేదు. "జాకీ ఎక్కడికి పోయిఉంటుంది?" అని ఆలోచించాడు. ఎదురుగా పిల్లి నిలబడిఉంది. "నా జాకీని చూశావా?" అని దాన్ని అడిగాడు. అది "మ్యావ్ మ్యావ్" అంటూ- "జాకీని నేను చూడలేదు" అంది.

"అరె, జాకీని ఎక్కడని వెతకాలి?" అని యింటి నుంచి బయలుదేరాడు. గొడ్లపాకలో ఆవు నిలబడివుంది చెన్నడు ఆవు దగ్గరికి వెళ్ళాడు. "జాకీని చూశావా?" అని అడిగాడు. "అంబా" అంటూ ఆవు "చూడలే" దని తల అటూ ఇటూ ఊపింది.

"దేవుడా, జాకీ ఎక్కడుందీ?" అనుకుంటూ చెన్నడు ముందుకు వెళ్ళాడు, ఎదురుగా ఒక బాతుకనిపించింది. చెన్నడు దాని దగ్గరికి పరుగెత్తుకు వెళ్ళి- "నా ముద్దు జాకీని చూశావా?"అని అడిగాడు. బాతు కక్కక్ అంటూ- "జాకీని చూడలేదు" అంది.

చెన్నడు ముందుకు నడిచాడు. దారిలో కాలువ పారుతూవుంది. అక్కడ రాతిమీద ఒక కప్ప కూర్చొనివుంది. "కప్పా! నాజాకీని చూశావా?" అని అడిగాడు.

"అవును, చూశాను. పొద్దున జాకీ యీ దారినే పోయింది" అని ఆ కప్ప చెప్పింది.

ఆ దారినే చెన్నడు వెళ్ళాడు. చెట్ల గుంపు కనిపించింది. అటు ఒక కుందేలు పోతూ కనిపించింది. చెన్నడు- "జాకీని చూశావా?" అని అడిగాడు.

"అవును, నేను జాకీనిచూశాను. అది పొద్దున నా దగ్గరికి వచ్చింది. ఇద్దరం చాలా సేపు యిక్కడే ఆడుకున్నాం. ఆ తరువాత దానికి ఆకలి వేసి, యీ దారినే పోయింది. అని కుందేలు చెప్పింది.

"ఈదారి ఎక్కడికి పోతుంది?" అని చెన్నడు కుందేలును అడిగాడు.

"ఈ దారి అడవిలోకిపోతుంది" అని కుందేలు అంది.

చెన్నడు అడవికేసి వెళ్ళాడు. దారిలో ఒక చెట్టు కొమ్మ మీద కూచున్న ఒక పిచ్చిక కనిపించింది.

(5 వ పేజీ చూడుడు)

ప్రేమలేఖ

(3 వ పేజీ తరువాయి)

జెర్రులూ ప్రాకుతున్నట్లనిపించింది, ధర్మరాజుగారి నవ్వుతున్న మొగం అగ్నిగుండంలాగా కన్పించింది. పట్టుబడ్డ దొంగలాగా "విత్తము తోడుత దొంగ దొరికినట్లు" శంకర్ మొగంవెలాతిలాపోయింది.

"మీకు తెలుసు ననుకుంటాను మేము పెడ్యూలు కాస్తువారమని! అయితే మా అమ్మాయి అందము మిమల్ని పిచ్చివాళ్ళను చేసిందని మీరే వ్రాశారు. బాగుంది! ఇంతగా ప్రేమిస్తున్న మిమ్మల్ని కాదని మా అమ్మాయికి యింకో సంబంధము చూడటము ఏమంత బాగోదు! అంచేత మీ యిద్దరివివాహము శుభస్య శీఘ్రము అన్నట్లు యీరోజు సాయంకాలము జరిపితే బాగుంటుందనుకుంటాను. అందుకు మీకు ఏమీ అభ్యంతరము వుండదు గదా ఏమంటారు?"

శంకర్‌కు ఫిరంగి కాల్చినట్లయింది దగ్గరలో! పెండ్లా- తనకి ఇందిరకూ! తన తల్లి దండ్రుల యిష్టమూ- తన బ్రాహ్మణకులాచారాలకు వ్యతిరేకముగా. తర్వాత తన ఉద్యోగము మాటేమిటీ? తర్వాత తిండి మాటేమిటీ? ఈ రోజులలో ఆర్థికస్థోమత లేని వాళ్ళు ప్రేమించి పెండ్లిచేసుకోటం అంత పాపము మరొకటుండదు. మిగతా మిత్రులు తేలమొగము వేశారు. వాళ్ళు చూసిన సినిమాలలో, చదివిన నవలలలో ప్రేమలేఖ ఫలితము యిలావుంటుందని వాళ్ళకి తెలీదు. హీరోయినే ఒక లెంపకాయ కొట్టటము లేదా హైసరబజ్జా అని ఆమె ప్రేమించటము! యిదేగాని, శంకర్ కొంచెము ధైర్యము తెచ్చుకొని "ఆలోచించి సాయంత్రం చెబుతానండీ" అన్నాడు:

"ఏమిటాలోచించేది? మీరు మా ఇందిరను ప్రేమించే టప్పుడే ఆలోచించకపోయారు. లేకపోతే పెండ్లి చేసుకునేటంత ప్రేమించ లేదా? మీరు ఏదో కాలుజారితే చాలనుకున్నారా? డపిల్ల గదా ఆమె జీవితం ఏమవ్వాలనుకున్నారు? అహా మీరు చదువుకున్న వాళ్ళే గదా! యీ కాస్త మీకు తెలీదనుకున్నారా".

శంకర్ మొగాన, మిగతావాళ్ళ మొగాన కత్తివాటుకు నెత్తురు చుక్క లేకుండాపోయింది! [రక్త నాళాలు, కేశనాళికలు ఏం జేస్తున్నాయోమరి] శ్వాస స్థంభించినట్లపడం శంకర్‌కు ఏర్పడ్డ గుణాలలో ఒకటి!

"ఇంత దూరం రావచ్చని మీరూహించలేదల్లేవుంది. కోఎడ్యుకేషన్ కావాలని ఉపన్యాసాలు చెప్తారు. మళ్ళీ మీరే తప్పుడు పనులకు పూనుకుంటారు. చదువుకునే వాళ్ళ మీదే ఆశలు పెంచుకొని అశేష భారత ప్రజానీకం కూర్చున్న యీ సమయంలో మీరేమో యిలాంటి ఆలోచనల్తో.... ఇంత కన్నా హాయిగా మన దేశము ముందుకు నడిచే ఉపాయము ఏదన్నా ఆలోచించకూడదూ! మీ చదువూ బతుకూ సార్థకమౌతాయి! ఇహ యిలాంటి వేషాలు కట్టిపెట్టి బాగా చదువుకొని దేశానికీ, వంశానికీ ప్రతిష్ఠ తెచ్చుకోండి. చాలు! యి హా వెళ్ళండి!" అన్నారు ధర్మరాజు.

శంకర్ చివాల్ను లేచి బయటికి వచ్చాడు. మిత్రుల్తో సహా "మెత్తని చెప్పుతో ఎంత సున్నితముగా కొట్టారు ధర్మరాజుగారు. "ఒరేయి! నీ ప్రేమలేఖ ట్రాజెడిని సృష్టించిందిరోయ్" అన్నాడు రామం! నిశ్శబ్దాన్ని భరించలేక ముగురూ తృప్తిగా నవ్వారు!

కుంభం:

ధనిష్ఠ 3, 4, పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యాకులత్వముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలం. సుఖము ఇనుమడించియుంటుంది. శత్రుభీతి, హాని, ద్విగుణీకృతమైన అపద సంప్రాప్తమవుతవి. 14 వరకు లాఘవము 14 నుంచి చిత్తచాంచల్యము. 14, 15,16 తేదీలు మంచివి. శతభిషం-ప్రాణమిత్ర వైషమ్యము. 14 ఇష్టమిత్రగోష్ఠి శౌర్యము. 18 బంధుదర్శనము దూరవార్తా శ్రవణము ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు. పూర్వాభాద్ర-ధనవిషయమై ప్రయత్నము. 14 బంధుదర్శనము. ధనప్రాప్తి. ఇష్టమిత్రగోష్ఠి అలసట. 18 బంధుదర్శనము శుభవార్తా ప్రసంగము 19 ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము.

మీనం:

పూర్వాభాద 4వ పాదము, ఉత్తరాభాద, రేవతి.

ఈ వారము నష్టముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది కాని కలహము, విడువని వ్యయము శోకం, సంప్రాప్తమవుతవి. 14 వరకు సంపద 14నుంచి లాఘవము. 15,16,17,18 తేదీలు మంచివి. ఉత్తరాభాద-రాజకీయ వ్యవహారజయము. 14 బంధుదర్శనము ధనలబ్ధి. 15 ఇష్టమిత్రగోష్ఠి తొందర పనులు. 19 బంధుదర్శనము వర్తకజన స్నేహము. రేవతి-రాజకీయ వ్యవహారజయము 15బంధుదర్శనము ధనలాభము. 20ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణములేక జ్వరపీడ. ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛావిహారము.

ప్రకటన

ఈ ఆఫీసు ప్రాంతములోని ప్రభుత్వ సంస్థలలో సెకండరీ గ్రేడ్ టీచర్లు, టెక్నికల్ టీచర్లు, మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్లు, డ్రాయింగ్ మాష్టర్లు, క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు, ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్, మ్యూజిక్ టీచర్లు గ్రేడ్ II హిందీ, తెలుగు పండితుల నియామకం గలదు.

ఈ ప్రాంతంలోని జాబితా ప్రభుత్వ పాఠశాలలో పైన పేర్కొన్న వర్గములకు మామూలు నియామకములకు అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులను నిబంధనల ప్రకారము మామూలు అలవెన్సులతో రు. 80-150 స్కేలులో నియమించబడును.

దిగువ సూచించిన ప్రకారం పదవులకు ఎన్నికకొరకు దిగువ యోగ్యతలు నిర్ణయించబడియున్నవి.

I సెకండరీ గ్రేడ్ టీచర్స్

స్టేట్ మరియు సబార్డినేటి సర్వీసులకు సాధారణ నిబంధనలకు షెడ్యూల్‌లో నిర్ణయించబడిన ప్రకారం కనీస సాధారణ విద్యాయోగ్యతలు వుండవలెను.

ఎ. సెకండరీ గ్రేడ్ లేక సీనియర్ బేసిక్ గ్రేడ్ లేక సమానమైన దాని యొక్క ట్రెయిన్డు టీచర్స్ సర్టిఫికెట్ లేక మెట్రిక్ ట్రెయిన్డు టీచర్స్ సర్టిఫికెట్.

II ఆర్ట్స్ టీచర్ గ్రేడ్ II - (డ్రాయింగ్ మాష్టర్)

హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్‌తో డ్రాయింగ్‌లో ఎ గ్రూప్ సర్టిఫికెట్ లేక హయ్యర్ గ్రేడ్ టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ లేక ఇంటర్ మీడియెట్ (రెండు సంవత్సరముల కోర్సు) ఫైన్ ఆర్ట్స్ మరియు ఆర్కిటెక్చర్ యొక్క ప్రభుత్వ కళాశాల పైదాబాదునందు ఎ చిత్రరువులు లేక (బి) శిల్పము లేక (సి) కమర్షియల్ ఆర్టు లేక డ్రాయింగ్ పరీక్ష గ్రేడ్ II (హయ్యర్) పూర్తి పైదాబాద్ ప్రభుత్వంది మరియు ఒక సంవత్సరము డ్రాయింగ్ మరియు మాన్యువల్ టీచర్స్ ట్రెయినింగ్ కోర్సు పైదాబాద్ ప్రభుత్వ కళాశాలయొక్క ఫైన్ ఆర్ట్స్ మరియు ఆర్కిటెక్చర్ లేక పదయిన డ్రాయింగ్ సబ్జెక్టులలో మద్రాసు ప్రభుత్వంయొక్క టెక్నికల్ టీచర్స్ ట్రెయినింగ్ సర్టిఫికెట్ కలుపుకొని డ్రాయింగ్‌లో సర్టిఫికెట్.

III గ్రేడ్ II వడ్రంగంలో మాన్యువల్ ట్రయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్:

ఎ. స్టేట్ మరియు సబార్డినేటి సర్వీసుకు మామూలు నిబంధనల షెడ్యూల్‌లో నిర్ణయించిన ప్రకారం కనీస సాధారణ విద్యాయోగ్యతలు.

మరియు

బి 8 వ ఫారం లేక 8 వ తరగతి లేక స్టాండర్డు పరీక్షప్యాసయి మరియు

సి. గ్రేడ్‌లో 2 సం॥ తక్కువలేని ప్రయోగాత్మకమైన అనుభవంతో వడ్రంగంలో క్రాఫ్టుమన్‌షిప్‌లో ఇండస్ట్రియల్ లివింగ్ సర్టిఫికెట్ లేక నేషనల్ సర్టిఫికెట్ మరియు ఒక సంవత్సరం బోధనానుభవం నకు ప్రాధాన్యత.

IV క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్స్ గ్రేడ్ - II.

ఎ. స్టేట్ మరియు సబార్డినేట్‌కు సాధారణ నిబంధనల షెడ్యూల్‌లో నిర్ణయించిన ప్రకారం కనీస సాధారణ విద్యాయోగ్యతలు.

మరియు

బి. కనీసం 5 సం॥ ప్రయోగాత్మకంతో తగిన సబ్జెక్టులో క్రాఫ్టుమన్‌షిప్‌లో ఇండస్ట్రియల్ స్కూల్ లివింగ్ సర్టిఫికెట్ లేక నేషనల్ సర్టిఫికెట్ మరియు ఒక సంవత్సరం బోధనానుభవంకు ప్రాధాన్యత.

V నేతలో మాన్యువల్ ట్రయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్

ఎ. 8 వ ఫారం లేక 8 తరగతి లేక స్టాండర్డు పరీక్ష ప్యాసు.

బి. మద్రాసు ప్రభుత్వ టెక్స్‌టైల్ ఇన్‌స్టిట్యూట్ యొక్క లోవర్ గ్రేడ్ నేత లేక వీవింగ్ ఇన్‌స్ట్రక్టర్ సర్టిఫికెట్‌తో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ లేక అదే ఇనిస్టిట్యూట్‌లో నేతలో కళాకారుని కోర్సును తృప్తికరంగా పూర్తిచేసియున్నట్టి సాక్ష్యాధారం.

VI ఫిజికల్ ట్రయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్- (గ్రేడ్ II)

ఎ. ఫిజికల్ ఎడ్యుకేషన్ హయ్యర్ గ్రేడ్) లో ప్రభుత్వ టీచర్స్ సర్టిఫికెట్ లేక పైదాబాద్ ఎడ్యుకేషన్ ప్రభుత్వ కళాశాలచే ఇంటర్‌మీడియట్ అభ్యర్థులకు ఇవ్వబడిన ఫిజికల్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో డిప్లమా లేక సర్టిఫికెట్ లేక మాజీసైనికులకు యివ్వబడిన హయ్యర్ గ్రేడ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ప్రభుత్వ టీచర్స్ సర్టిఫికెట్.

బి. ఫిజికల్ ఎడ్యుకేషన్ (లోవర్ గ్రేడ్) లో ప్రభుత్వ టీచర్స్ సర్టిఫికెట్.

VII మ్యూజిక్ టీచర్స్

ఎ. 8వ తరగతి లేక స్టాండర్డు లేక 8వ ఫారం ప్యాసు.

బి. ప్రముఖ సంగీత సంస్థలో సంగీతంలో డిప్లొమా లేక సంగీతంలో లోవర్ గ్రేడ్ టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్.

VIII హిందీ పండిట్స్ (గ్రేడ్ II)

ఎ. హిందీ ప్రచారసభ యొక్క ప్రచారక్ డిప్లొమా లేక

రాష్ట్ర ప్రభుత్వంచే నిర్ణయించబడిన ప్రకారం పదయిన సమానమైన పరీక్ష.

IX తెలుగు పండిట్స్ (గ్రేడ్ II)

ఎ. మెయిన్ సబ్జెక్టుగా సంబంధించిన లాంగ్వేజ్‌తో రాష్ట్రములోని యూనివర్సిటీయొక్క ఓరియంటల్ టైటిల్.

శాశ్వత వివరములు

వరుస సంఖ్య	పదవిపేరు	వేతనపు స్కేలు	ఖాళీల సంఖ్య
1	2	3	4
1.	సెకండరీ గ్రేడ్ టీచర్స్	రు. 80-150	80
2.	ఆర్ట్స్ టీచర్ గ్రేడ్ II (డ్రాయింగ్‌మాష్టర్స్)	80-150	8
3.	మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ (వడ్రంగంలో) గ్రేడ్ II	80-150	8
4.	క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్స్ (గ్రేడ్ II)	80-150	8
5	మాన్యువల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ (నేతలో)	80-150	2
6	ఫిజికల్ ట్రెయినింగ్ ఇన్‌స్ట్రక్టర్స్ (గ్రేడ్ II)	80-150	1
7.	మ్యూజిక్ టీచర్స్	80-150	5
8.	హిందీ పండిట్స్ (గ్రేడ్ II)	80-150	2
9.	తెలుగు పండిట్స్ (గ్రేడ్ II)	80-150	1
		మొత్తం ఖాళీల సంఖ్య	100

వయస్సు	విద్యాయోగ్యతలు
30 సంవత్సరములు	ప్రకటనలో పేర్కొన్న ప్రకారం

నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ వర్గములకు 35 సంవత్సరములు.

ప్రతి అభ్యర్థి దిగువ సూచించిన నిబంధనల తృప్తిపరుచవలెను.

1. ప్రతి దరఖాస్తు అభ్యర్థి స్వదస్తూరితో వుండవలెను. టైపు చేయకూడదు.

ఎ. దరఖాస్తుదారు దిగువ నిబంధనలతో రీజనల్ డిప్యూటీ డైరెక్టర్, పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్ వారిని తృప్తిపరుచవలెను.

బి. అతను/ ఆమె ముల్కీఅయి వుండవలెను.

సి. అతను/ ఆమె మంచిఆరోగ్యము, చురుకైన అలవాట్లువుండి, శారీరకమైన లోపములు లేక నియామకమునకు అతను/ ఆమె పనికిరానటువంటి దుర్బలత్వం వుండకూడదు.

డి. అతను/ ఆమె నడవడి, చర్యలు నియామకమునకు తగినవై వుండవలెను.

ఇ. అతను/ ఆమె వయస్సు, నియామకము తేదీకి 30 సం॥ లోపు వుండవలెను.

2. కనీస సాధారణ విద్యాయోగ్యతలకంటె ఉన్నత యోగ్యతలు కలిగియుంటే తప్ప నిమ్నజాతి, కొండతరగతి, వెనుకబడ్డ వర్గములకు 30 సం॥ వయఃపరిమితి వర్తించదు.

ఇతర అన్ని విషయములలో పైన పేర్కొన్న వర్గములకు సంబంధించిన అభ్యర్థుల వయఃపరిమితి క్రమంగా 5 సంవత్సరములకు పెంచబడును.

3. వర్గక్రమం ప్రకారం కావలసిన అభ్యర్థుల సంఖ్య:

ఎ. నిమ్నజాతులు	.....(14)
బి. కొండతరగతులు	.....(8)
సి. వెనుకబడ్డవర్గములు	.....(33)
డి. ఇతరులు (పోటీపైన)	.....(45)

నిర్ణీతమైన నమూనాలో దరఖాస్తులు పంపవలెను.

1. పూర్తి పేరు (పెద్దక్షరములలో)
2. తండ్రి పేరు
3. విద్యా, వృత్తి యోగ్యతలు
4. మాతృభాష
5. ప్రాంతీయభాషా యోగ్యతలు
6. ట్యూషనింగ్ ఏ మీడియంలో ప్యాసయినది మరియు ప్రభుత్వ ఖర్చు లేక స్వంతఖర్చు
7. పుట్టిన తేది
8. పుట్టిన ప్రదేశం
9. కులము/ కమ్యూనిటి
10. ముల్కీ లేక నాన్‌ముల్కీ
11. పుట్టిన ప్రదేశం, జిల్లా
12. శాశ్వతమైన అడ్రస్
13. పూర్వోద్యోగ పూర్వానుభవం
14. ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ రిజిస్టర్ నెం.
15. జిల్లాలో పనిచేయుటకు ఇష్టమా లేదా
16. ఆత్యయిక ఏర్పాటుక్రింద పని చేస్తున్నయెడల వేతనపు స్కేలు, స్కూల్ పేరు పేర్కొనవలెను.

నోటు: సర్వీసులో లేనట్టి ఎన్నికయిన అభ్యర్థుల పేర్లు వెయిటింగ్ జాబితాలో వుంచబడును. ఈ ఆఫీసు ప్రాంతములో ఖాళీలు వచ్చినప్పుడు పైవర్గములకు నియమించబడును. ఆత్యయిక ఏర్పాటుక్రింద ఇంతకుముందే నియమించబడిన అభ్యర్థుల క్రమబద్ధం చేయుటకుగాను యీ ప్రకటన ప్రచురించనైనది

ఏ విధమైన సంప్రదింపులు అంగీకరించబడవు. ప్రతి దరఖాస్తువెంట జతపరుచవలసినవి:

(1) దరఖాస్తుఫారం వెంట గెజిటెడ్ ఆఫీసర్‌చే రూఢీపరచిన అన్ని సర్టిఫికెట్ నకలు జతపరుచవలెను. ఇంటర్వ్యూ సమయంలో అసలు సర్టిఫికెట్లు చూపవలెను.

(2) నడవడి సర్టిఫికెట్లు అభ్యర్థులు పూర్వంచదివిన సంస్థల అధికారులచే యివ్వబడి వుండవలెను.

(3) ప్రతి దరఖాస్తు పేర్కొనబడిన అన్ని జతపరచి భద్రంగా అంటించబడి రిజిస్టర్డు పోస్టు తిరుగు రసీదుద్వారా కవరుపైన పేర్కొనుచు దిగువ అడ్రసుకు పంపవలెను. "సెకండరీ గ్రేడ్ టీచర్ (లేక ఇతర వర్గములకు) దరఖాస్తు"

(4) దరఖాస్తులవెంట రు. 10/- చలాన్ నిమ్నజాతులు, కొండతరగతులు, వెనుకబడ్డ వర్గములకు తప్ప మిగతావారు XXII EDN-E-జనరల్ మిస్‌లేనియస్ యితర అంశముల అకౌంటు పద్దు కింద ప్రభుత్వ ట్రెజరీలో చెల్లించవలెను. మరియు విద్యాయోగ్యతలు. వయస్సు, కులము, వర్గము యితర కుల, వర్గ, ముల్కీ సర్టిఫికెట్లన్నియు జతపరుచవలెను.

(5) దరఖాస్తుదారు తిరుగు రసీదు కోరేయెడల దరఖాస్తును "రిజిస్టర్డు పోస్టు తిరుగు రసీదుద్వారా పంపవలెను. మరోవిధ గా ఏ దరఖాస్తు స్వీకరించబడదు.

(6) దరఖాస్తులు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్

బాలవిహార్

(4 వ పేజీ తరువాయి)

ఇంకా కొంత దూరం వెళ్ళాక ఒక మేక కనిపించింది.

కుందేలు చూపిన ఆ దారినే చెన్నడు అడవిలోకి వెళ్ళాడు.

అక్కడ చెట్లు ఎత్తుగా పెరిగి ఉన్నాయి. ఒక చెట్టు తొర్రలో ఒక ఉడుత కూర్చుని ఆడు కొంటోంది.

"జాకీ!" అని పెద్దగా పిలిచాడు. జవాబు రాలేదు. ఇంకా అడవి లోపలికి వెళ్ళాడు. చివరకు అడవి కూడా అయిపోయింది. ఏమి చెయ్యాలి? చివరకు, నెమ్మదిగా, చెన్నడు తమ తోటదారిన నడవటం మొదలు పెట్టాడు.... దూరముగా తన పిల్లి కనిపించింది.... ఇంకా కొంచెం ముందుకు వెళ్ళాక ఇల్లు కనిపించింది. ఇంటిని చూడగానే అతనికి సంతోషమయింది.

అయినా, జాకీ దొరకలేదని సణుగుకున్నాడు. గబగబా నడుస్తూ కోట దగ్గరికి చేరుకున్నాడు. ఎదురుగా కోడి పెట్ట కనిపించింది. "నీవైనా జాకీని చూశావా? అని అడిగాడు.

కుకుకుక్ అంటూ కోడిపెట్ట నవ్వింది. —"జాకీ మధ్యాహ్నం నా దగ్గరికి వచ్చింది. ఇప్పుడు నా గూడులో ఉంది. చూపిస్తాను, పద" అంది.

చెన్నడు కోడివెంట గూడు దగ్గరికి వెళ్ళాడు. కూకూకూ అంటూ కోడిపుంజు ఎదురుగావచ్చి-"ఇదిగో నీ జాకీ! యిక్కడ పడుకొనివుంది. దీనివల్ల కోడిపెట్టకు గ్రుడ్లు పొదగడానికి చాలా కష్టమయిపోతోంది. ఇది రోజూ యిలాగే మమ్మల్ని యిబ్బంది పెడుతోంది" అని చెప్పింది. చెన్నడు గూడులో చూశాడు. జాకీ గూడులో హాయిగా పడుకొని నిద్రపోతోంది. "చివరకు జాకీ దొరికింది గదా! అని చెన్నడు చాలా సంతోషించి" పుంజును చూసి నవ్వాడు.

మెల్లగా జాకీ దగ్గరికి వెళ్ళి లేపాడు. జాకీ చెన్నడిని చూసి లేచి, కళ్లు విరుచుకొని చెంగునఎగురుతూ, అతని దగ్గరకు వెళ్ళి చేతిని నాకింది.

గూడు కాకి అయినందుకు కోడికి సంతోషం కలిగింది!

చెన్నడు ప్రేమతో జాకీని ఎత్తుకొని వరుగెత్తుకుంటూ తన యింటికి చేరాడు.

(కన్నడం కథ ఆధారంగా)

"అన్నయ్య"

ప్రముఖ మరాఠీ రచయిత కులకర్ణి కాలధర్మం

బొంబాయి, జూన్ 13

ప్రముఖ మరాఠీ రచయిత శ్రీ కిష్టలీ పాండురంగకులకర్ణి తమ 78వ ఏట నిన్న మరణించారు. మరాఠీలో, ఇంగ్లీషులో ఆయన పెక్కు గ్రంథాలు వ్రాశారు. చరిత్రలో పరిశోధన జరిపారు. పెక్కు సంవత్సరాలుగా ఆయన ఉపాధ్యాయ వృత్తిలో పనిచేశారు.

కాందిశీకులకు జీవనోపాధి

న్యూఢిల్లీ, జూన్ 13

ఒరిస్సాలో అంబగూడా శిబిరము వదిలి మానా శిబిరానికి బయలుదేరిన దాదాపు 600 మంది కాందిశీకులు తిరిగి తమ అంబగూడా శిబిరానికి చేరుకొన్నారని ఇక్కడకు అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

కొన్ని విద్రోహ వర్గాలు తమను అపమార్గము పట్టించారనీ వ్యవసాయ భూముల కోసము పోరాడవలసిందనీ లేదా మానా శిబిరానికి తరలి పోవలసిందనీ వారు తమను ప్రోత్సహించారనీ, తాము శిబిరాలు వదిలి వెళ్ళడానికి వారి దుష్టసలహాలే కారణమనీ, అంబగూడా శిబిరానికి తిరిగి వచ్చిన కాందిశీకులు తెలియజేశారు అధికారుల మాటపై గౌరవముంచి తాము తిరిగి వచ్చామని వారన్నారు.

మధ్యప్రదేశ్‌లో బెత్తుల్ శిబిర సముదాయములోకూడా ఇలాగే జరిగింది. అక్కడ దాదాపు 900మంది వ్యక్తులకు కాయకష్టముతో కూడిన వివిధ రకాల పనులు చూపించారు. ఆ శిబిరములోని దృఢకాయులలో పగటున దాదాపు 60 శాతము మంది ఈ పనులలో నిమగ్నులై ఉన్నారు.

రెండో నెల ఆర్థికసహాయము కాందిశీకులకు చేయనున్నారనగా ఏదో పనిచేస్తూ వేతనము సంపాదిస్తున్న కాందిశీకులకు ఆర్థిక సహాయము కొంత తగ్గించబడుతుందని తెలుసుకుని వారు పనిలోకి వెళ్ళ నిరాకరించారు.అయితే అధికారులు వారికి నచ్చజెప్పగా పనిలోకి వచ్చారు.

కొన్ని సంఘ విద్రోహక వర్గాలు కాందిశీకులలోచేరి, కాందిశీకులుగా చెలామణి అవుతూ, అల్లర్లు ప్రోత్సహిస్తున్నాయని తెలియ వచ్చింది. అట్టి వారిని పనిగట్టి చట్టనిబంధనల మేరకు వారిపై చర్యలు తీసుకోవలసిందని ఈ శిబిరాలు రళవాయిలకు సమగ్రమైన ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.

వివిధ రాష్ట్రాలలోని శిబిరాలవద్ద దాదాపు 8వేల మంది కాందిశీకులు వివిధ తరహాల కాయకష్టము చేస్తూ రోజుకు ఒక రూపాయినుంచి 5రూపాయిల వరకూ జీతం సంపాదిస్తున్నారు

ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లలో ప్రైవేటు రంగములోనూ, పబ్లికు రంగములోనూ మరికొంత మంది కాందిశీకులకు ఉపాధికల్పించేందుకు ఇప్పుడు అవకాశాలు పరిశీలిస్తున్నారు.

కాంగ్రెసుపై పెట్టుబడిదారి ప్రాబల్యం

ఉన్నట్టు తానుచెప్పలేదని నందా

న్యూఢిల్లీ, జూన్ 18

కాంగ్రెసుపై పెట్టుబడిదారివర్గాల ప్రాబల్యం ఉన్నదని తాను చెప్పినట్టు వెల్వడిన వార్తను కేంద్ర హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఖండించారు.

లక్నోలో కొంతమంది కాంగ్రెసువాదుల సమావేశములో తాను వెలిబుచ్చిన అభిప్రాయాలను పత్రికల్లో ఉన్నదున్నట్టుగా పేర్కొనబడలేదని శ్రీ నందా ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కాంగ్రెసులో చేరిన పి. ఎస్. పి శాసన సభ్యులు

అలహాబాద్, జూన్ 18

కాంగ్రెసులో చేరిన పి ఎస్. పి శాసనసభ్యులు తమపదవికి రాజీనామా ఇచ్చి తిరిగి ఎన్నికకావాలని సంయుక్త సోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజనారాయణ్ అన్నారు

మండలి సంఖ్య హెచ్చింపునకు రష్యా సమ్మతి

ఐక్యరాజ్యసమితి, జూన్ 13

ఐక్యరాజ్యసమితి భద్రతామండలి సభ్యుల సంఖ్యను 11నుండి 15వరకు పెంచడానికి సోవియట్ యూనియన్ అంగీకరించినది. 1963డిసెంబరులో జనరల్ అసెంబ్లీ ఆమోదించిన తీర్మానాన్ని రష్యా అంగీకరించినది.

అగ్రరాజ్యాలైన రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, కమింటాంగ్ చైనాతోపాటు సమితి సభ్యదేశాల్లో మూడింట రెండువంతులు ఆమోదించవలసి ఉండినందున అట్టితీర్మానం అమలు కాజాలకపోయినది. భద్రతామండలి శాశ్వత సభ్య దేశాలైన ఐదింటిలో తన నిర్ణయాన్ని ప్రథమంగా ప్రకటించిన తొలిదేశం రష్యా. తన నిర్ణయాన్ని సమితికార్యదర్శి ఉథాంట్‌కు తెలియజేయబడినది.

భద్రతామండలి శాశ్వత సభ్యత్వాన్నివిస్తృతం చేసే కృషిలో ఆఫ్రికా దేశాలు ప్రముఖపాత్ర నిర్వహించాయి.

మిత్రదేశాల సహాయంపై నేపాల్ ఆర్థికాభివృద్ధి

ఆధారపడిఉందని పాక్ ఆర్థిక మంత్రి

రావల్పిండి, జూన్ 18

మిత్రదేశాలనుండి సహాయం పొందడాన్ని కొనసాగించడంపైనే పెక్కు సంవత్సరాలు పాకిస్తాన్ ఆర్థిక అభివృద్ధి ఆధారపడి ఉంటుందని ఆర్థిక మంత్రి శ్రీ మహమ్మద్ షోయేబ్ అన్నారు.

1964-65 బడ్జెటును జాతీయ అసెంబ్లీలో ఆయన ప్రవేశపెట్టూ పై విషయం వెల్లడించారు.

రాష్ట్రోపాధ్యాయ సంఘంకార్యనిర్వాహక వర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 13

రాష్ట్రోపాధ్యాయ సంఘ అత్యవసర సమావేశం జూన్ 14న ఉదయం 9గంటలకు హిమాయత్‌నగర్ యూనియన్ కార్యాలయంలో జరుగుతుంది. కార్యనిర్వాహక సభ్యులేకాక జిల్లా శాఖల కార్యదర్శులు కూడ ప్రత్యేక ఆహ్వానితులుగ ఆహ్వానించబడినారు.

14సాయంత్రము రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. పాయ్‌కు ఉపాధ్యాయ సంఘము యితర సర్వీసు సంస్థలు ప్రత్యేక వీడ్కోలు సభను ఏర్పాటు చేసినవి.

ఇండియాకు అట్టావా భారీ అప్పు

అట్టావా, జూన్ 18

గత డిసెంబరులో ఇండియాకు కావించబడిన పదిలక్షల డాలర్ల ఋణానికి అదనముగా ఇండియాకు900,000 డాలర్లు కొత్తగా అప్పు ఇవ్వబడుతుందని తెలుస్తున్నది.

రేపటినుండి 4చోట్ల పాలిటెక్నిక్ వేసవి తరగతులు

న్యూఢిల్లీ, జూన్ 13

పాలిటెక్నిక్ అధ్యాపకులకు నాల్గుచోట్ల వేసవి తరగతులు జూన్ 15వ తేదీనుంచి ప్రారంభం కానున్నాయి.

మద్రాసు, చండీఘడ్ -పంజాబు-బాదవపూర్ -కలకత్తా-, అహమ్మదాబాదు -గుజరాత్-నగరాలలో తీరిగే ఈతరగతులను ఇండియా విద్యాశాఖ, సాంకేతిక విద్యాలయాల ప్రధాన అధ్యాపకుల సంఘం (ఎ. పి. టి. ఐ.) కలిసి ఏర్పాటుచేశాయి. ఒక్కొక్క నగరంలో జరిగే ఈతరగతులలో 70 మొదలు 100మంది దాకా అధ్యాపకులు పాల్గొంటారు. ఈతరగతులు -సెమినార్స్- జూలై 24దాకా జరుగుతాయి.

గత సంవత్సరం పెలానీలో జరిగిన ఈ అసోసియేషన్ వార్షిక సమావేశములో డాక్టర్ టి. సేన్ చేసిన అధ్యక్షోపన్యాస వర్యవసానంగా ఈతరగతుల ఏర్పాటు జరిగింది. సాంకేతిక విద్యాప్రమాణ పెంపుదలకు, అధ్యాపకులకు వేసవితరగతులు-సెమినార్స్- అవసరమని డాక్టరు సేన్ సూచించారు.

అమెరికా అంతర్జాతీయాభివృద్ధి సహాయసంస్థ -యు ఎస్. ఏ. ఐ డి- ఈప్రయత్నంలో సహకరిస్తున్నది. ఈ సంస్థ పదహారుగురు అమెరికన్ విద్యుత్ మెకానికల్, సివిల్, పారిశ్రామిక ఇంజనీరింగు సలహాదార్లను రావించింది ఈవాల్గు సెమినార్లలో ఒక్కొక్కదానిలో నల్గురు అమెరికన్లు అక్కడి భారతీయులతో కలిసి పని చేస్తారు.

విద్యుచ్ఛక్తి బోర్డు గ్రామీణ పథకాల విభాగం

హైదరాబాద్, జూన్ 13

టి-హెచ్-టి- పథకానికి సంబంధించిన పనుల నిర్వహణకై నిర్దేశించిన విద్యుచ్ఛక్తి సరఫరా నిర్మాణమండలి 1-6-64 వ తేదీనుంచి గ్రామీణ పథకాల విభాగంగా మార్చబడినది. అంటే నగరాలు, హైదరాబాద్ జిల్లా మినహాయించి తెలంగాణా ప్రాంతం అంతటా విద్యుదీకరణ నిర్వహణ, నిర్మాణకార్యకలాపాలన్నీ ఈవిభాగంకింద ఉంటవి. విద్యుచ్ఛక్తి సరఫరా, కరెంటు బిల్లు వెల్లింపులు, మొదలయిన వీనికి సంబంధించిన విషయాలను గూర్చిన ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆయా జిల్లాలకు చెందిన డివిజనల్ ఇంజనీరు లేక ఎలక్ట్రిసిటీ రెవిన్యూ అధికారులతో జరుపవలసి ఉంటుంది. సూపరింటెండెంటు ఇంజనీరుకు ఉద్దేశింపబడిన ఉత్తరప్రత్యుత్తరాలన్నీ ఇకమీదట ఎలక్ట్రిసిటీబోర్డు గ్రామీణ పథకాల విభాగం, 7-1-29 అమీర్‌పేట, హైదరాబాద్- 16 అనే చిరునామాకు పంపాలి.



హైదరాబాద్-ఎ

సోమవారం జూన్ 15

476.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 అం-వా, 6-45 భక్తి రంజని: శ్రీశైల సుప్రభాతం 6-55 సూక్తిముక్తావళి, శామందకం 7-00 తె-వా,7-15సంకీర్తనం(భక్తిపాటలు) 7-30 సి. హెచ్. పి శాంబరాజు 8-00 అం-వా, 8-15 లలితసంగీతము 8-30 ఎస్. బి. దేశ్‌పాండే 9-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి కిలే) 1-00 ఎస్.బి. దేశ్‌పాండే 1-30 లలిత సంగీతము: 1-40 హిం-వా, 1-50తె-వా. 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు బి వలె 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 విజయనిపంచి భక్తిరంజని కార్యక్రమము 7-00 తె-వా, 7-15 ఖ్యాలీగీత్ 7-30 హైదరాబాదు బి వలె 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ఎమ్. ఎస్. పెన్నేసు: తుమ్రీ 9-45 రసమయి(విజయవాడనుండి కిలే) 10-00 భక్తిరంజని (విజయవాడ నుండి కిలే) 10-30 అం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ(6120 కిలోసై)

8-00 హైదరాబాదు ఎ వలె, 9-00 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 12-30 హైదరాబాదు ఎ వలె, 2-00 వాతావరణ సూచన, సి హెచ్. పి శాంబరాజు 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ [4990 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 కర్ణాటక సంగీత కచేరి (విజయవాడనుండికిలే) 8-30(ఢిల్లీనుండి కిలే) 8-40 పరిచయప్రశ్న 8-55 హైదరాబాద్ ఎవలె 9-15ఆంగ్లంలో 9-25 నిరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధభారతి (కిలే)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, (హైదరాబాద్ నుండి కిలే) 6-55 సూక్తిముక్తావళి. 7-00 తె-వా, 7-15ప్రసార విశేషాలు, 7-20 చతురంగం కదంబ కార్యక్రమము 7-30 గద్దె వెంకటరామకుమారి 8-00 అం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాదునుండి కిలే) 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 గద్దె వెంకటరామకుమారి 1-30 ఫిల్మ్‌సంగీతం 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, హైదరాబాద్ నుండి కిలే, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె- వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-15 మన్నార్‌గుడి పావితి 8-30 (ఢిల్లీ నుండికిలే), 8-40 లలితసంగీతం 8-55 ప్రస్తుతాంశం 9-00 అం-వా 9-15 ఆంగ్లంలో 9-25 వాద్యబృందం 9-30 ప్రకటింపబడును 9-45 రసమయి, సాహిత్య కార్యక్రమము 10-00 భక్తిరంజని 10-35 వాతావరణ సూచన ప్రసారసమాప్తి. జనగణమన.

విజయవాడ-బి

200 మీ (1500 కిలోసై)

వివిధ భారతి (కిలే

కడప

265 మీ (1180 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 6-00 నుండి రా॥9-30 వరకు

జాతినేత జవహర్లాల్ నెహ్రూ చిత్రాలంకరణములో కొంతభాగాన్ని రాష్ట్ర పంచాయత్ రాజ్ శాఖామంత్రి డా॥ యం. ఎస్. లక్ష్మీనరసయ్య జూన్ 8వ తేదీన తుంగభద్రానదిలో [కర్నూలు] నిమజ్జనం చేసినప్పటి దృశ్యము

లేఖావళి

యాకుత్‌పురాలో తీవ్ర నీటికొరత: ప్రజల ఆక్రక్షలు

అయ్యా!

యాకుత్‌పురా బ్రాహ్మణవీధి ప్రజలమగు మేము నీళ్ళు దొరుకక ప్రతి దినము మూడు నెలలనుండి చాలా బాధపడుచున్నాము. ఈ సమస్యను "ఆబ్జర్వేషన్ ఆఫీసర్లకు" మూడు నాల్గు సార్లు తెలుపుటయేకాక "దరఖాస్తులు"కూడ ఇచ్చినాము. కాని వారు ఏమీ పట్టించుకోలేదు మేము ఫిర్యాదు చేసుకున్నప్పటికీ ఇంతవరకు విచారణ జరుపలేదు. పూర్వము మామీధిలో 24గంటలు నీటి సరఫరా జరిగేది కనీసం ఇప్పుడు 12గంటలపాటు సరఫరా ఇచ్చినను చాలును. ఉదయము 4గంటలనుండి 11వరకూ సాయంత్రము 3నుండి 9వరకుఇచ్చిన చాలును ప్రభుత్వం మాకష్టాన్ని తొలగించవలసినదిగా కోరుతున్నాము.

ఇట్లు

యాఖత్‌పురా బ్రాహ్మణవాడ ప్రజలు

హృదయ విదారకమైన విజయవాడ అగ్నిప్రమాదాలు

అయ్యా!

గత నాలుగురోజుల క్రితము కృష్ణ లంకలో, నిన్నటిరోజు సీతన్నపేట, ఫెజోనిపేట, బాప్టిస్టుపాలెంలో జరిగిన అగ్నిప్రమాదాల వార్తలు, దృశ్యాలు చూస్తే హృదయంకల ప్రతిమానవుడు చలించకుండా వుండలేడు. అవన్నీ చూస్తున్నంతసేపు ఆనాడు రామాయణంలో లిఖించబడిన లంకాదహనము లాగా గోచరిస్తున్నది. నిజంగా ఇట్టి ప్రమాదాలు విద్రోహచర్యల ఫలితంగానే సంభవించినట్లు అయితే అట్టి విద్రోహ తుమార్వము కాదు. పార్టీ కక్షలవల్లనే యిలాంటి దురంతాలు జరిగినట్లు అయితే దాలా బాధాకరం గర్హనీయము కాగలదు. దేశములో ప్రధాన ప్రతిపక్షమైన కమ్యూనిస్టులు, మేము నిజమైన కార్మికుల ప్రతినిధులమని చెప్పుకొనేవారు. పరస్పరం కలహించుకొని యింత దురాగతానికి పాల్పడ్డారంటే బహు శోచనీయం. పీడిత ప్రజానీకం మరియు కార్మికుల నాయకులమని చెప్పుకొనేవారు- అట్టి పీడిత ప్రజల మయ కార్మికుల ఇళ్ళు దగ్ధంచేయడం సిగ్గుచేటు-

ముఖ్యముగా ప్రభుత్వమువారు ప్రమాద బాధితులకు తక్షణం రక్షణ ఏర్పాట్లుచేసి వారికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందచేసి వారిలో స్థయిర్యాన్ని గలుగచేయగలరని కోరుచున్నాను-

ప్రమాదానికి బాధ్యులైన దుండగీళ్లు ఎవరైనసరే వారిపై కఠినమైన చర్యలు తీసుకొని ప్రజా స్థైర్యము కలుగజేయాలి. భారత దేశం జీవగర్రయైన మన ప్రియతమ నాయకుడు పరమపదించి నిండా పదిహేనురోజులైన కాలేదు, యింతలోనే యింత దురాగతము జరిగితే ప్రజలకు కలిగే బాధకు స్థాయివుండునా? రాష్ట్ర ప్రభుత్వం కృషిచేసి యీ ప్రమాదాలకు కారకులైన వ్యక్తులను కనుగొని అట్టి దుండగులను తీవ్రంగాశిక్షించి నెహ్రూ గారు లేకున్నా ప్రజాజీవన భద్రతకు లోటులేదని నిరూపించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై కలదు.

ఇట్లు,

జి. అయ్యన్నయాదవ్

చిరునామ: జి. అయ్యన్న యాదవ్ హౌస్ నెం: 72 తె రామ్‌గోపాల్ పేట సికింద్రాబాదు ఎ. పి.

పాకిస్తాను రక్షణ వ్యయం హెచ్చింపు

రావల్పిండి, జూన్ 18

1964-65సంవత్సరకాలంలో పాకిస్తాన్ రక్షణవ్యయం 129కోట్ల 65 లక్షల మేరకు ఉంది. మొత్తం వ్యయములో ఇది 46.5 శాతం మేరకు గలదు.

సవరించబడిన బడ్జెటు అంచనాల కన్న రక్షణవ్యయం దాదాపు ఏడు కోట్లు పైగా ఉంది. 1963-64 సంవత్సరపు పాతఅంచనాలకు 20కోట్లకు పైగా ఉంది.

ఈ సంవత్సరానికి బడ్జెటు అంచనాలను నిన్న ఆర్థికమంత్రి మహమ్మద్ షోహిబ్ జాతీయ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.

ఈ అంచనాలను ప్రవేశపెట్టూ రక్షణవ్యయంలో జరిగిన హెచ్చింపు విషయాన్ని శ్రీ షోహిబ్ ప్రస్తావించలేదు. ఇండియాకు మరింత భారీగా అమెరికా సైనిక సహాయం చేయడానికి హామీ ఇవ్వడం తమ భద్రతకు ముప్పుకలుగుతుందనీ తమ సమస్యలను విషమంగా తయారుచేసినదనీ ఆయన అన్నారు.

మరికొంత కాలంపాటు పాకిస్తాన్ విదేశీ ఋణాలను కోరనున్నదని ఆదీర్ఘకాలిక ఋణాలు కావాలనీ ఆయన పేర్కొన్నారు.

ధరల సమస్య పరిష్కారంలో ప్రభుత్వ వైఫల్యం

న్యూఢిల్లీ, జూన్ 18

పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళన కొనసాగించడానికి సమైక్యం కావాలని నూతనముగా ఏర్పాటైన సంయుక్త సోషలిస్టు పార్టీ మరియు వామపక్ష పార్టీలకు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ పిలుపునిచ్చారు. పెరుగుతున్న ధరల సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనదని శ్రీ బెనర్జీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నల్లకుంటలో కోఆపరేటివ్ సొసైటి

అయ్యా,

నల్లకుంటలోని గ్రేటర్ హైదరాబాదు కోఆపరేటివ్ సొసైటిలో ప్రతిదినం 9 లేక 10 గంటలకు బియ్యం అమ్మకం ప్రారంభించుటవలన యిచట బీదకూలీలకు ఆరోజు కూలి వదలుకోవలసిన పరిస్థితి యేర్పడుచున్నది. ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల వరకు ప్రజలు క్యూలో ఉండడం, బ్రాంచ్ సేల్స్‌మన్ కోటా అయిపోయిందని వెడలగొట్టడం, అసభ్యంగ ప్రవర్తించడం జరుగుచున్నది. పైన అయిపోతే కొంత మందికియిచ్చి కొంత మందికి యివ్వకుండా కనిరి వెడలగొట్టడం జరుగుచున్నది.

గ్యాసుమీద పదార్థాలు అడిగితే డబ్బాయిస్తానన్నడం విడిగా యివ్వనడం తీసవారికి కష్టము కలుగుచున్నది. ఉదయం 6 గంటలకే స్టోర్సు ప్రారంభించిన ముఖ్యంగా కూలివారికి న్యాయం జరుగగలదు. సేల్స్‌మెన్ ప్రజలపట్ల సభ్యంగ ప్రవర్తించేట్టు సహకారశాఖ అధికారులు తగుచర్య తీసుకొన ప్రార్థన

ఇట్లు

హైదరాబాదు 18-6-64 | నల్లకుంటపౌరులు

నేటి రాత్రి గురువును మించిన శిష్యుడు

నా: కృష్ణకుమారి, కాంతారావు, రాజనాల, రాజేశ్వరి మొ॥

సూర్‌మహల్ - అంబర్‌పేట

ఆటలు: 3-30, 6-30, 9-30

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

15 వ సంయుక్త వారం

విజయ్ ప్రొడక్షన్స్:

సమగ్రహ పూజా మహిమ

నా: కాంతారావు, వాసంతి, రాజనాల, గీతాంజలి.

అమర్ - చిల్కలగూడ

ఆటలు: 2-30, 6-00, 9-30

3 వ వారం!

తీరందాజ్ - కరీంనగర్

2 వ వారం!

హనుమాన్ టాకీస్ - రాయ్‌చూర్

వెంకటలక్ష్మి - ఖమ్మంమెట్టు

భాస్కర్ పిక్చర్ ప్యాలెస్ నల్లగొండ

—పూర్ణా పిక్చర్స్ విడుదల.

మార్గదర్శి చిట్ ఫండ్ ఆధారంతో మీ నిత్యజీవనాన్ని స్వర్గతుల్యం చేసుకొనండి!

రేడియో, కుట్టుమిషన్, రిఫ్రిజిరేటర్, స్కూటర్, రేడియోగ్రాం, ఏర్ కండిషనర్, కారు లేదా మీరు నిర్మించదలిచిన గృహానికి స్థలవసతి - మీరు ప్రత్యక్షంగా అనుభవించదలిచే కలల్లో ఇవి కొన్ని. అయితే ఈ కలల్ని పరమసత్యాలు కావించుకొనే తేలిక మార్గం ఒకటి ఉంది. ఈ దిగువ వర్గాలనుండి మీ చిట్‌లను ఎన్నుకోండి. మీ వీలు వెంబడి డాక్టర్ చెయ్యండి. మళ్ళీ ఆ మొత్తాల్ని దీర్ఘకాల వ్యవధిలో నెలసరి తేలిక వాయిదాలపై చెల్లించండి.

మే '64 చీటీలు
సభ్యులు 25 మాసాలు

చీటీ విలువ	నెలసరి చందా
రు. 500	రు. 20
రు. 750	రు. 30
రు 1250	రు 50
రు. 2500	రు. 100
రు. 5000	రు. 200

జూన్ '64 చీటీలు
సభ్యులు 50 మాసాలు

చీటీ విలువ
రు. 1000
రు. 1500
రు. 2500
రు. 5000
రు. 10000

మార్గదర్శి

చిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్,
హిమాయత్‌నగర్‌రోడ్, హైదరాబాద్ - 29
ఫోన్: 36149

(KIRON)

దిల్‌షాద్‌లో నెహ్రూ "ఆఖరు అధ్యాయం" మరియు సగు వద్ద అస్తినిమజ్జన చిత్రం చూపబడుచున్నది.

కె. ఎ. అబ్బాస్ ది టైమ్స్ (లండన్)

షెహర్ ఔర్ సప్నా

4 వ సంయుక్త వారం

దిల్‌షాద్ హైదరాబాద్ | **అజంతా** సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

8వ సంయుక్త వారం!

సురేష్ ప్రొడక్షన్స్ సమర్పించు:

రాముడు - భీముడు

నిర్మాత: డి. రామానాయుడు | దర్శకత్వం: చాణక్య | సంగీతం: పెండ్యాల

తా: ఎస్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ అంత్యక్రియలు, అలహాబాద్‌లోను ఇతర ప్రధాన పట్టణాల్లోను చితాభస్మ నిమజ్జన దృశ్యాలతోకూడిన 2000 అడుగుల పొడవుగల పూర్తినిడివి డాక్యుమెంటరీ చిత్రం సాగర్—హైదరాబాద్‌లో చూపబడుతున్నది.

—వాణి రిలీజ్.

అంజలీ పిక్చర్స్ (మద్రాస్) సమర్పించు:

* ఫూలోంకి సేజ్ *

స్క్రీన్ ప్లే, సంభాషణలు, దర్శకత్వం: ఇందర్ రాజ్ ఆనంద్. | నిర్మాణం, సంగీతం: ఆదినారాయణరావు

కథ గుల్షన్ నందా. | పాటలు: హసరత్ జైపురి.

తా: అశోక్‌కుమార్, వైజయంతిమాల, మనోజ్‌కుమార్, నిరూపరాయ్, సుభాషిణి, లలితాపవార్, కన్హయ్యలాల్, రాజు, మెహమూద్

నారంగ్ (పిర్‌కంబిపన్డు), హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

ఉ॥ 11-00 నుండి 1-00 గం. మరియు ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్ | ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్.

నేడు 4 ఆటలు: 12-00, 3-15, 6-30, 9-30

స్వర్గీయ పండిత జవహర్లాల్ నెహ్రూ నిర్యాణం, అంత్యక్రియలు, అలహాబాద్ సంగం హైద్రాబాద్ సంగం, బొంబాయి, మద్రాసు, బెంగుళూరు, బెంగాల్ మున్నగు ప్రదేశాల్లో అస్థి నిమజ్జనలకు చెందిన దృశ్యాలు, మద్రాసులో విదేశీ ప్రముఖుల శ్రద్ధాంజలి దృశ్యాలతో 2 వేల అడుగుల పొడవు పూర్తి డాక్యుమెంటరీ చిత్రం నవరంగ్—హైదరాబాద్‌లో ఇంటర్వల్ సమయాన ప్రదర్శించబడుతున్నది

మరియు సాదియా శారద రాజ్‌మహల్ విజై
ఔరంగాబాద్ నాందేడ్ జాల్నా లాతూర్

Edited Printed and Published by N. Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd Golkonda Printing Press Hyderabad A.P.

3వ సంయుక్త వారం

సర్గమ్ చిత్రాన్:

రుస్తుమే రోమ్

తా: దారాసింగ్, విజయచౌదరి, ఆజాద్, సన్ ఆఫ్ కాంగ్.

ప్యాలెస్—హైదరాబాద్

ఆటలు: 8-30, 6-00, 9-30

నెహ్రూ "ఆఖరు అధ్యాయం" మొదటి నుండి నిమజ్జనోత్సవం వరకు చూపబడుచున్నది.

—డిలక్స్ ఫిల్మ్స్ విడుదల.

10వ సంయుక్త వారం!

అశోక్—హైదరాబాద్

అశోక్‌లో తెలుగులో పండిత నెహ్రూ అంత్యక్రియల చిత్రం చూపబడుచున్నది.

ప్యారడైజ్—సికింద్రాబాద్

అలహాబాద్ ముఖ్యపట్టణములలో నెహ్రూ అస్థినిమజ్జన చిత్రం చూపించబడుచున్నది.

ఆటలు: 2-30, 6-00, 9-30.

2వ వారం!

జూన్ 15, 16, 17, 18 తేదీలు: ఉ॥ 11-30 ప్రత్యేక ఆటలు:

వి. వి. ఎమ్. స్టుడియోస్: మురుగన్ బ్రదర్స్

ప్రజాశక్తి

తా: జి. వి. సరోజ, ఆనందన్, అశోకన్, రామదాస్.

కమల్—హైదరాబాద్

నేటి రాత్రి

ఉషా ఫిల్మ్స్ సమర్పించు రమణీ పిక్చర్సు వారి:

దొంగనోట్లు

తా: వి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, అశోకన్.

రచన: అనిశెట్టి. | సంగీతం. పెండ్యాల శ్రీనివాస్

దర్శకత్వం: కె. శంకర్

రీగల్ హైదరాబాద్ — రాహత్ ముషీరాబాద్

ఆటలు: 8-00, 6-30, 9-30.

స్వర్గీయ పండిత నెహ్రూ అంత్యక్రియలకు సంబంధించిన పూర్తినిడివి డాక్యుమెంటరీ రీగల్‌లో చూపబడుతున్నది.

—ఉషా ఫిల్మ్స్ విడుదల.

జగన్నేత జవహర్లాల్ నెహ్రూ చితాభస్మములో కొంత భాగాన్ని రాష్ట్రపతి డబ్ల్యు. డి. శాఖామంత్రి శ్రీ వి. సి. సుబ్బారెడ్డి జూన్ 8వ తేదీన నెల్లూరు జిల్లాలోని పెన్నార్ నదిలో నిమజ్జితము చేసినప్పటి దృశ్యము.

డి.యం.కె. నాయకుడు అన్నాదురై విడుదల

మద్రాసు, జూన్ 18

మద్రాసు సెంట్రల్ జైలులో అరు నెలల కఠిన శిక్షను అనుభవిస్తున్న ద్రవిడమున్నేత్ర కజగం నాయకుడు శ్రీ సి. ఎన్. అన్నాదురై నేటి ఉదయము విడుదల కాబడ్డాడు. తనపార్టీ కొనసాగించిన హిందీ వ్యతిరేక ఆందోళనతో అన్నాదురైకి సంబంధం ఉండినందున అరెస్టు కాబడ్డాడు. జాతీయ గౌరవ చట్టాన్ని అవమాన పర్చినందున గత డిసెంబరునుండి శ్రీ అన్నాదురై జైలుశిక్ష అనుభవిస్తున్నారు. భారత రాజ్యాంగాన్ని కాల్చడానికి పన్నిక కుట్టతో ఇతనికి సంబంధము ఉండినట్టు ఆరోపించబడినది.

శ్రీ అన్నాదురైతోపాటు అరెస్టు కాబడ్డ మరో ఐదుగురు [వీరికి 6 నెలల జైలుశిక్ష విధించబడినది] మే 28న విడుదల కాబడ్డారు. నేడుఅన్నాదురై విడుదల కాగానే పెక్కుమంది ఆయన స్నేహితులు, పార్టీ వ్యక్తులు సాదర పూర్వకముగా స్వాగతము చెప్పారు

ప్రెస్ ఉద్యోగులకు ఉచితంగా పాలు, బన్నూ సరఫరా

హైదరాబాదు, జూన్ 18

హైదరాబాదు మరియు కర్నూలులో రెండుపిట్టలలో పని చేస్తున్న ప్రభుత్వ ప్రెస్ఉద్యోగులందరికీ ఉచితముగా బన్ను, పాలు సరఫరాచేసే పథకాన్ని ప్రభుత్వంఅంగీకరించినది తలా 16 వయస్సైనల చొప్పున పనిచేసే ప్రతిరోజున ప్రతికార్మికునికి ఒక బన్ను పాలు సప్లయిచేయబడుతాయి.

నిన్న చంచల్‌గూడా ప్రెస్సులో ఈ పథకానికి ప్రింటింగ్ డైరెక్టరు శ్రీ జి లక్ష్మారెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ ఈ పథకం కోసం ఏటా 70 వేలరూపాయలు ఖర్చు చేయబడుతాయని పేర్కొన్నారు.

శాంతిఘాట్‌లో నెహ్రూ స్మారక చిహ్నం

ప్లాను తయారీకి త్వరలో కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 18

నెహ్రూకు దహన సంస్కారం జరిగిన శాంతిఘాట్ వద్ద ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించేందుకయి ప్లానును తయారుచేయడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక కమిటీని వేయగలదని ప్రధాని లాల్ బహదర్ శాస్త్రి నేడు వెల్లడిచేశారు నెహ్రూపేరును శాశ్వతము చేయడానికి పలుఉపయోగకరము మరియు ప్రధానమైన స్మారక చిహ్నాల దేశపు వివిధ భాగాలలో ఏర్పరచవలెనని ప్రభుత్వము మరియు అనధికారసంస్థలు గూడా ఈ విషయాన్ని తీవ్రముగా ఆలోచిస్తున్నాయని చెప్పారు వీరు.

నగరంలో నేడు

సాయంకాలము 6-30 గంటలకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి ప్రకటించిన బహుపాశాంతర పరిష్కార వివులపితిశా సహితమైన శ్రీ ప్రమాణ భాగవతమును రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆవిష్కరిస్తారు ఈ ఆవిష్కరణ సమావేశమునకు డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించెదరు.

శ్రీయుతులు రాయప్రోలు సుబ్బారావు, కాపీ ధర్మారావు, డా॥ దివాకర్ల వేంకటావధాని, డా॥ వి. రామరాజు ప్రసంగిస్తారు,

డెయిలీ న్యూస్ సంపాదకులు శ్రీ వి.వి. రాజు పశ్చిమ జర్మనీ పర్యటించనున్న సందర్భాన్ని పురస్కరించుకుని సాయంత్రం 6 గంటలకు ఫతేమైదాన్ సమీపానగల ప్రెస్ క్లబ్ ఆవరణలో అభినందనసభ జరుగనున్నది.

15 రోజుల్లో ఉన్నతవిద్యా పరిశీలన సంఘం సభ్యుల పేర్లు ప్రకటన

—శ్రీ చాగ్లా వెల్లడి

మద్రాసు, జూన్ 18

విద్యా సంబంధమైన సమస్త విషయాలను పరిశీలించేందుకుగాను నియమింపబడనున్న ఉన్నత స్థాయి సంఘం సభ్యులకు సంబంధించి ఒకపత్రంలో తాను ఒకప్రకటన చేస్తానని కేంద్రవిద్యా మంత్రి శ్రీ యమ్. సి చాగ్లా నేడిక్కడ వెల్లడించారు. ఆసంఘం ఏర్పాటు దాదాపు పూర్తి అయినదనీ, అందులో సభ్యత్వం పొందనున్న 16 లేదా 17 గురులో, ఆరుగురు లేదా ఏడుగురు విదేశీ విద్యావేత్తలు ఉంటారనీ ఆయన తెల్పారు.

రెండురోజుల పర్యటనపై ఆయన విమానంలో నేటి ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు.

ఇండియాకు లండన్ నుండి ఇండియన్ లైబ్రెరీ బదిలీ గురించి అడుగగా, తాను లండన్ హైకమీషనరుగా ఉన్నప్పుడు ఆసమస్యను పరిష్కరించడానికి తాను ప్రయత్నించాననీ కేంద్ర మంత్రిగా అయిన తర్వాత కూడా ఆ విషయంపై పత్రిక తీసుకవస్తున్నాననీ శ్రీ చాగ్లా చెప్పారు.

బ్రిటన్‌తో ఒక ఫార్ములా ఇప్పుడు కుదుర్చుకోబడనున్నదనీ, పాకిస్తాన్ వైఖరి గురించి నిరీక్షిస్తున్నారనీ ఆయన తెలిపారు.

వదునెనిమిది పురాణాల్లో ఒకటైన "దక్షిణ స్కంద" లో భాగమైన "శంకరుడు మూరసంహిత" యావద్దేశములో కూడా లభ్యము కానందున దక్షిణాదిలోని పండితులు ఆందోళన చెందుతున్నారనీ ఒకప్రతిభావిలేఖరి శ్రీ చాగ్లాకు చెప్పాడు లండనులో అట్టి ప్రతి ఒకటి ఉన్నట్టు ఇండియన్ లైబ్రరీ కేటలాగు తెలుపుతున్నదని ఆ విలేఖరు వెల్లడించారు

అట్టి సందర్భములో మైక్రోఫిల్మింగ్ ద్వారా ఒక ప్రతిని అభ్యర్థనపై పొందవచ్చని శ్రీ చాగ్లా అన్నారు. ఢిల్లీకి తాను తిరిగి వెళ్ళాక ఈ విషయాన్ని పరిశీలిస్తాననీ ఆయనఅన్నారు.

వివిధ మతవర్గాలకు సంబంధించిన రాకుమారులు, ప్రజలుగల భారత రాష్ట్రాల విషయములో ఇండియా లోగానీ లేదా పాకిస్తాన్‌లోగానీ కాశ్మీరు చేరేముందు ప్రజల సమ్మతి కూడా అవసరమేనన్న షేకబ్దుల్లా వాదనను శ్రీ చాగ్లా దృష్టికి తీసుకరాగా భారత రాజ్యాంగములోగానీ లేదా స్వాతంత్ర్యము ఇవ్వడానికి సంబంధించిన ఎట్టి శాసనములోనూ అట్టి షరతు ఎక్కడా ఉల్లేఖితము కాలేదని శ్రీ చాగ్లా పేర్కొన్నారు.

ఏది ఏమైనప్పటికీ, కాశ్మీరు విషయములో ప్రధాన రాజకీయపార్టీ అయినట్టి నేషనల్ కాన్ఫరెన్స్ నాయకుడుగా షేకబ్దుల్లా స్వయముగా ఆయుధాలు వదవలసినదిగా ఇండియాకు విజ్ఞప్తి చేశాడనీ, ఆయన పార్టీయే కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీని సమావేశపరచినదనీ శ్రీ చాగ్లా అన్నారు.

అధికారాన్ని బదిలీ చేసేముందు సంబంధిత ప్రజల అభీష్టాలను తెలుసుకోవడానికిగాను బ్రిటన్ ఎన్నడూ ప్లెబిసైట్ జరుపలేదనీ ఆ ప్రజలను సంప్రదించలేదన్న విషయము ఆదేశ చరిత్రను పరిశీలిస్తే తెలుస్తుందని శ్రీ చాగ్లా అన్నారు. కేవలము ప్రధాన రాజకీయ పార్టీలను మాత్రమే సంప్రదించడము జరుగుతుందనీ, అలాగే కాశ్మీరుయొక్క ప్రధాన రాజకీయ పార్టీ అయినట్టి నేషనల్ కాన్ఫరెన్స్‌ను సంప్రదించడము జరిగిందని ఆయన అన్నారు.

బర్మానుండి మేలో 98మంది విదేశీయుల వలస

రంగూన్, జూన్ 18

మేనెలలో విదేశీయులు 898 మంది బర్మానుండి వెళ్ళిపోయినట్లు ఇక్కడి అధికార వర్గాలద్వారా తెలుపబడింది. వీరిలో 268 మంది భారతీయులు, 65 మంది పాకిస్తానీలు, 15మంది చైనీయులు, 30 మంది యితర విదేశీయులు నని వివరించబడింది.

ఇండియన్ నేషనల్ థియేటర్ నూతన కార్యవర్గం

హైదరాబాద్, జూన్ 18

ఇండియన్ నేషనల్ థియేటర్ సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీన జరిగి నూతన సంవత్సర కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్ష స్థానానికి అడ్వొకేట్ జనరల్ శ్రీ బి. వి. సుబ్రహ్మణ్యం తిరిగి ఎన్నికయ్యారు ప్లేప్రొడక్షన్ అధ్యక్షుడుగా శ్రీ ఎ. ఆర్. కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా శ్రీ ఎ. రాధాకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా శ్రీ టి. వి. నరసింహమూర్తి ఎన్నుకోబడ్డారు.

ఈ దిగువవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయినారు.

శ్రీయుతులు పోతుకూచి సాంబశివరావు, డా॥ కె. రంగాచారి, తురగా కృష్ణమోహన్‌రావు, ఎ. విసుందరరావు, గోవిందచౌదరి, డా॥ పి. వి. రామారావు, చంద్రమౌళీశ్వరరావు, డి. రాజేశ్వరరావు, పి. పి. నాయుడు, సోమేశ్వరరావు, టి. లింగమూర్తి, ఎస్. గోపాలమూర్తి, శ్రీమతులు తురగా జానకీరాణి, కస్తూరిబాయి.

పండితనెహ్రూ మృతిపట్ల సంతాపం వ్యక్తపరుస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించబడింది.

....—

(మొదటి పేజీ తరువాయి)

నర్సింగ్‌రావు - దబీర్‌పురా; టి. ఆర్ గుప్తా - ఉమ్‌దాబజార్, లక్ష్మయ్య - దూదీ బవులీ; కె. శ్రీనివాసరావు - బారుల్ షఫా; అబ్దుల్ అలీ సిద్దిక్ - పత్తర్‌గట్టి.

సికింద్రాబాద్ డివిజన్

సికింద్రాబాద్ డివిజన్ నుండి తొలిందివారు ఆరు సంవత్సరాల పాటు పార్టీని డిక్షిప్తరింపబడ్డారు:

కె. యమ్. నరసింహారావు-సరోజినీదేవీ రోడ్డు; జి నరసింహారావు-కలాసీగూడ; సి నరసింహా మరియు డి హరినారాయణ్ - ఆవులమంద; శీలంరామదాసు - పాపన్ బజార్; టి. వి. ముత్యాలు మరియు పి పెంటయ్య - బన్సీలాల్ పేట; ఎన్. నరసింహ - పద్మరావు నగర్;

యమ్. యాదగిరి- హిస్సామ్‌గంజ్ మోండా; ఎన్. శ్రీరాములు - కోటయ్యవీధి; ఇ రాజయ్య-సికింద్రాబాద్ రైల్వేస్టేషను; కె నరసింగ్‌రావు మరియు లక్ష్మయ్య - నెహ్రూనగర్ కె ఆర్. అబ్బయ్య మరియు యు. కె. రంగినాయకులు - లాలాపేట తుకారాంగేటు; తూపాని అంజయ్య - బతకమ్మకుంట; యమ్ పి బిషీర్ మరియు బాలయ్య - మెట్టుగడ్డ, చిల్కాగూడ; జి. ఎస్. గజపతిరావు నాయుడు - సీతాఫల్ మండి.

లాలాపేట నియోజకవర్గం

లాలాపేట మరియు తుకారాంగేటు నియోజకవర్గపు రిజర్వు స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా లాలాగూడాకు చెందిన శ్రీ పి. బాబూరావు నియమింపబడ్డారు. శ్రీమతి దేవమణి ప్రత్యర్థి అభ్యర్థి ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా నిలబడడానికి శ్రీ బాబూరావు అంగీకరించారు.

అధికార కాంగ్రెసు అభ్యర్థులైన ఎస్. కేశవరావు [జనరల్], పి. బాలాలాల్ (రిజర్వుతో) కాంగ్రెసు సంస్థ నుండి బహిష్కరింపబడిన "తిరుగుబాటు" కాంగ్రెసు అభ్యర్థులు యు. కె. రంగనాయకులు (జనరల్), కె. ఆర్. అబ్బయ్య [రిజర్వు] పోటీ చేస్తున్నారు.

సీతాఫల్ మండి నియోజక వర్గము నుండి ఇండిపెండెంటు అభ్యర్థిగానామినేషను పత్రాలు దాఖలు చేసిన శ్రీ యమ్. మల్లయ్య (కాంగ్రెసు), శ్రీ ఎన్. దశరథరాజ్ కాంగ్రెసుఅభ్యర్థికి అనుకూలముగా ఉపసంహరించుకొన్నట్టు తెలుస్తున్నది.

కావలెను

ఇంగ్లీషు హిస్టరీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జూలాజీ, జాగ్రఫీ, లెక్చరర్స్. బాటనీ, జూలాజీ, కెమిస్ట్రీ. ఫిజిక్స్ లేబొరేటరీ అసిస్టెంట్ల పదవులకు దరఖాస్తులు ప్రిన్సిపాల్ వనితా మహావిద్యాలయ, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్. హైద్రాబాద్‌కు 24-6-64 లోపు పంపవలెను.

వనిత మహావిద్యాలయ

(మహిళా కళాశాల)

ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధించబడినది

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్. హైద్రాబాద్

మీడియం— ఇంగ్లీషు

పి. యు. సి. : ప్రాంతీయభాషలు: ఉర్దు, అరబిక్, తెలుగు, హిందీ. ఐచ్ఛికములు 1. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ. సైన్సు: 2. బియోలాజికల్ సైన్సులు, ఫిజిక్స్, కెమిస్ట్రీ

హ్యూమనిటీస్ : సివిక్స్, ఎకనమిక్స్.

బి. ఎస్. సి. ప్రాంతీయ భాషలు ఐచ్ఛికములు: పి. యు. సి. ప్రకారం. బాటనీ, జూలాజీ, కెమిస్ట్రీ.

బి. ఎ. ఐచ్ఛికములు: 1 హిస్టరీ సోషియాలజీ,పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 2. ఎకనమిక్స్, పొలిటిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ 3. ఎకనమిక్స్, సోషియాలజీ, జాగ్రఫీ.

ప్రవేశమునకు దరఖాస్తు ఫారములు కాలేజీ కార్యాలయం నుండి పని వేళలలో పొందవచ్చును.

19-6-64 శుక్రవారం 12-30 కు

గొప్ప విడుదల

తన ప్రణయోద్వేగాన్ని తనలోనే ఇముడ్చుకొని అతని కళాశక్తులను పురుద్ధరించేందుకు అతని సేవకే తన జీవితాన్ని అంకితం చేసింది—ఆ యువతి.

బృందావన్ పిక్చర్స్:

సైనికహూ(

దర్శకత్వం: ఆత్మారాం | సంగీతం: ఎస్. డి. బర్మన్ | పాటలు: షకీల్

తా: సంజా, విశ్వజిత్, నాజ్, రెహమాన్, మన్‌మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, అసిత్‌సేన్, ఓంప్రకాష్.

ప్యాలెస్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

—కపూర్‌చంద్ బ్రదర్స్ రిలీజ్.

19-6-61 శుక్రవారం 2-30కు విడుదల

శ్రీ దేవి ప్రొడక్షన్స్:

దొంగను పట్టిన దొర

నిర్మాత: తోట సుబ్బారావు | దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం | సంగీతం: కె. వి. మహదేవన్

సహాయ నటీనటులు: శకుంతల, రాధ, ఎమ్. ఆర్. రాధ, నంబియార్, అశోకన్, దేవర్.

ప్రభాత్—హైదరాబాద్ — రాజేశ్వర్—సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

పూర్ణా పిక్చర్స్ విడుదల.